జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 5 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## 'యాసిడ్' కేసుల నిర్లక్ష్యంపై 'సుప్రీం' కన్నెర్ర

- యాసిడ్ దాడి బాధితురాలు షహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ
- అవసరమైతే కోర్టు స్వయంగా విచారణను కూడా చేపట్టవచ్చు
- సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా దీనిపై స్పందిస్తూ,
- ఈ తరహా కేసులను త్వరగా పరిష్కరిస్తాం
- నేరస్తులు చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది

# ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు



**6 కంపెనీలకు ఎస్ఐపీబీ ఆమోదం**

**పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలి**

**నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలి**

**సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం**

**45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం**

**రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి.**

**అమరావతి**

ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు. "విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది. దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్ని శంకుస్థాపనలు జరగాలని ఎస్ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి" అని మంత్రి టీజీ భరత్ తెలిపారు.



## భారత్‌కు చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

- స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి
- విమానాశ్రయంలో కళాకారుల నృత్యాలతో సంప్రదాయ స్వాగతం
- భారత్.. రష్యాతో తన వాణిజ్య లోటును మెరుగుపరచుకోవాలని ఆశిస్తోంది

## జగన్ హయాంలో ఏపీ సర్వనాశనం

- గత ఐదేళ్ల వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. భ్రష్టు పట్టించారు
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం సంక్షేమం - అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది
- మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్



# మినీ కలెక్టరేట్లుగా డీడీఓ కార్యాలయాలు

- నూతన సంస్కరణలతో సరికొత్తగా బాధ్యతలు
- చిత్తూరులో డీడీఓ కార్యాలయ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- మరో 77 డీడీఓ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభం



**చిత్తూరు**

డివిజనల్ డెవలప్‌మెంట్ (డీడీఓ) ఆఫీసుల ద్వారా సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమంతో పాటు, అభివృద్ధిని గ్రామీణ ప్రజలకు పారదర్శకంగా అందించడానికి డివిజనల్ డవలప్మెంట్ (డీడీఓ) కార్యాలయాలు వారధిలా పని చేస్తాయని అన్నారు. పాలనను సులభతరం చేసేలా, క్షేత్రస్థాయిలో వేగంగా కార్యకలాపాలు నిర్వహించేలా ఈ కార్యాలయాలు పని చేస్తాయన్నారు. ఒకేసారి రాష్ట్రంలో 77 డీడీఓ కార్యాలయాలను ప్రారంభించడం శుభ సంకేతమని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేలా, నూతన మార్పులతో జీవో నంబరు 57, 58ను అనుసరించి రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డీడీఓ కార్యాలయాలను వర్చువల్ పద్ధతిలో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చిత్తూరు నుంచి గురువారం - మిగతా3లో

# రూపాయి పతనం

- యూఏఈ నుంచి వెల్లువెత్తున్న నగదు!
- రోజురోజుకు క్షీణిస్తున్న రూపాయి మారకం విలువ
- రూపాయి పతనానికి ఆర్బీఐ బ్రేక్ వేసేనా?
- యూఏఈ నుంచి భారత్‌కు మూడింతలు పెరిగిన రెమిటెన్స్‌లు
- దిర్హమ్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడమే కారణం
- ఇదే అదనుగా స్వదేశానికి భారీగా డబ్బు పంపుతున్న ప్రవాసులు
- మరో 28 పైసలు కోల్పోయి ఆల్‌టైం హైకి 90.43కి పడిపోయిన రూపాయి



# బాబు 19 నెలల పాలన.. 17 ప్రకృతి విపత్తులు

- ఏపీలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేరు
- 18 ఏళ్ళ నిండిన ప్రతి చెల్లెమ్మకూ నెలనెలా ఇస్తామన్న రూ.1500 ఏమైంది?
- కూటమి పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నం
- వైఎస్సార్‌సీపీ హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా
- చంద్రబాబు పాలనలో ఉచిత పంటల బీమా పేరిట మోసం
- మీడియా సమావేశంలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్



**అమరావతి**

చంద్రబాబు 19 నెలల పాలనలో 17 ప్రకృతి విపత్తులు వచ్చి ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైయస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేరు. రైతు సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, కలుషిత తాగునీరుతో చనిపోయిన పిల్లలు, కొత్త మెడికల్ కాలేజీలు, విశాఖ స్టీల్ ప్లాంట్, రెడ్‌బుక్ రాజ్యాంగంలో ఎలా ఇబ్బందులు పెడుతున్నారో నుంచి చివరికి టీడీపీలో జరుగుతున్న లడ్డూ, పరకామణి వ్యవహారాలు, చివరగా చంద్రబాబు ఏరకంగా తన కేసులను తాను దగ్గరుండి మూసివేయిస్తున్నాడు. చంద్రబాబు తానే దొంగ, తానే ప్రాసీక్యూటర్, తనదే గవర్నమెంట్, తానే అధికారులపై ఒత్తిడి చేయడం, తన మీద ఉన్న కేసులు తానే కోర్టుల్లో - మిగతా3లో

## అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ

- 2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారతీయులను బహిష్కరించిన అమెరికా
- ఈ ఏడాదిలోనే 3,258 మందిని వెనక్కి పంపినట్లు వెల్లడి
- రాజ్యసభలో వివరాలు తెలిపిన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్
- బహిష్కరణ వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణమన్న మంత్రి



# ఆశా కిరణమేనా... విశాఖ నుంచి వర్క్


**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వంగవీటి రంగా కుమార్తె ఆశా కిరణ్ ఎంట్రీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రంగా ఆశయ సాధనకు కృషి చేస్తానని.. ఇకపై ప్రజలతోనే తన ప్రయాణమని ఆమె ప్రకటించడంతో అంచనాలు ఏర్పడ్డాయి. రాజకీయాల్లోకి వస్తారా లేదా అనేదానిపై తాజాగా ఆశా కిరణ్ స్పష్టతనిచ్చారు. వచ్చే మూడేళ్ల పాటు తన సేవా కార్యక్రమాలు, పనితీరును అందరూ చూస్తారని.. ఆ తర్వాత రాధా రంగ మిత్ర మండలి పెద్దల సూచలన మేరకు రాజకీయ నిర్ణయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతానికైతే జకీయాల్లోకి రావడం లేదని, ఏ పార్టీలో చేరడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లోకి మరో వారసురాలు ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం అయింది. ఇటీవల వంగవీటి రంగా విగ్రహానికి నివాళులు అర్పించిన తర్వాత.. ఆయన కుమార్తె ఆశా కిరణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇకపై తాను రంగా ఆశయ సాధన కోసం కృషి చేస్తానన్నారు. గత కొంత కాలంగా ప్రజా జీవితానికి దూరంగా ఉన్నానని.. ఇకపై తన పూర్తి ప్రయాణం ప్రజలతోనే ఆశా కిరణ్ చెప్పారు. ఇకపై విజయవాడ ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దీంతో ఆమె రాజకీయాల్లోకి వస్తారని జోరుగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో తన పొలిటికల్ ఎంట్రీపై



ఆశా కిరణ్ క్లారిటీ ఇచ్చారు. వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా రంగనాడు' పేరుతో డిసెంబరు 26న విశాఖపట్నంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో రాధా రంగ రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగనాడు పోస్టర్‌ను రంగ ఆశా కిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆశా కిరణ్.. రాధా రంగ మిత్ర మండలి సభ్యులను చూస్తే ఒక కుటుంబాన్ని చూసినట్లుగా అనిపిస్తోందన్నారు. రంగనాడు.. కుల, మత, రాజకీయాలకు అతీతంగా జరిగుతోందన్నారు. ఇది రంగా అభిమానులు కోసం నిర్వహించే సభ అని.. అన్ని పార్టీల్లో ఉన్న రంగా అభిమానులు రావాలని పిలుపునిచ్చారు. చేయి చేయి కలుపు చేజారదు అంటూ తన తండ్రి రంగా చెప్పేవారని.. ఇప్పుడు అదే నినాదంతో రాధారంగ మిత్ర మండలిని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తామని ఆశా కిరణ్ అన్నారుఈ సందర్భంగా తన పొలిటికల్ ఎంట్రీపై వంగవీటి ఆశా కిరణ్ క్లారిటీ ఇచ్చారు. రాజకీయ అరంగేట్రంపై ఇప్పటివరకు ఎలా నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఇక్కడికి రాధారంగ మిత్ర మండలి తరఫున పనిచేయడానికి మాత్రమే వచ్చానన్నారు. తనకు ఇప్పుడు ఏ పార్టీతో సంబంధం లేదని, చారిటీ కింద రాధారంగ మిత్ర మండలి పని చేస్తుందని తెలిపారు. తన రాజకీయ నిర్ణయం ఏమైనా ఉంటే తర్వాత చెబుతానన్నారు. అందుకే ఎటువంటి రాజకీయ ప్రకటన చేయడం లేదని.. ఏ పార్టీ లో చేరడం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ప్రజలకు తన వంతుగా సేవ చేస్తానని, రాధా రంగ మిత్ర మండలి కార్యక్రమం విస్తృతం చేస్తామని చెప్పారు. వచ్చే మూడేళ్లు తన పని తీరు, సేవా కార్యక్రమాలను అందరూ చూస్తారని.. ఆ తర్వాత రాధారంగ మిత్ర మండలి పెద్దల ఆదేశాలు, సూచనల ప్రకారం తన రాజకీయ నిర్ణయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. తన సోదరుడు వంగవీటి రాధాకృష్ణతో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఆశా కిరణ్ తెలిపారు. అనవసరం గా తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. విశాఖలో జరిగే సభకు వంగవీటి రాధాకృష్ణను కూడా ఆహ్వానించారని చెప్పారు.

# మచిలీపట్నం, రేపల్లె రైల్వే పనులు షురూ

**గుంటూరు :** దివిసీమ, అవనిగడ్డ ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది. అంతేకాదు, మచిలీపట్నం-నర్సాపురం, రేపల్లె-బాపట్ల మధ్య కొత్త లైన్లు, గూడూరు-విజయవాడ మధ్య నాలుగో లైన్, విజయవాడ బైపాస్ లైన్ల పనులు కూడా రానున్నాయి. రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయిస్తోంది. రైల్వే లైన్లకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం తీపికబురు చెప్పింది.. కొత్త రైల్వే లైన్లపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. మచిలీపట్నం-రేపల్లె మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ (వివరాల ప్రాజెక్ట్ నివేదిక) తయారీ కోసం క్షేత్రస్థాయి సర్వే ప్రారంభమైందని తెలిపారు. లోక్‌సభలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుంది, 2026-27 బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టును చేరుస్తారా లేదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం డీపీఆర్ సిద్ధమవుతోందని.. దివిసీమ, అవనిగడ్డ ప్రజల చిరకాల డిమాండ్ అయిన ఈ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏపీలోరేపల్లె-మచిలీపట్నం రైల్వే లైన్ కీలకమైన ప్రాజెక్ట్ అని.. దీనికి ప్రాధాన్యత ఇస్తున్నామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. డీపీఆర్ తయారీతో పాటు, మచిలీపట్నం-నర్సాపురం మధ్య 74 కిలోమీటర్లు, రేపల్లె-బాపట్ల మధ్య 46 కిలోమీటర్ల కొత్త లైన్ల నిర్మాణం చేపడతామన్నారు. గూడూరు-విజయవాడ మధ్య 293 కిలోమీటర్ల నాలుగో లైన్, 49 కిలోమీటర్ల పొడవైన విజయవాడ బైపాస్ లైన్ (ఇందుపల్లి-దుగ్గిరాల)ల డీపీఆర్‌ల తయారీకి అవసరమైన సర్వే చేపట్టడానికి అనుమతులు మంజూరు చేసినట్లు మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు. విజయవాడ-తెనాలి మధ్య మూడవ రైల్వే లైన్ నిర్మాణం వేగంగా జరుగుతోందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. కృష్ణా జిల్లా గుడివాడ - గుంటూరు జిల్లా దుగ్గిరాల మధ్య కొత్త రైల్వే లైన్నిర్మాణం కోసం ప్రస్తుతం సర్వే పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. కృష్ణా జిల్లా గుడివాడ,



పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, నర్సాపురం మధ్య అదనపు రైల్వే లైన్ల కోసం (డబ్లింగ్) పనులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 2014కు ముందు రైల్వే బడ్జెట్ కేవలం రూ.886 కోట్లు మాత్రమే ఉండేదని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఏకంగా రూ.9,417 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించామన్నారు. 2009 నుంచి 2014 మధ్యకాలంలో కేవలం 363 కిలోమీటర్ల ట్రాక్‌లు మాత్రమే కొత్తగా అందుబాటులోకి వచ్చాయన్నారు కేంద్రమంత్రి. అయితే, 2014 నుంచి 2025 మధ్యకాలంలో 1,582 కిలోమీటర్ల ట్రాక్‌లు ప్రారంభమయ్యాయన్నారు. 'ఈ ఏడాది ఏప్రిల్ 1 నాటికి రాష్ట్రంలో ప్రస్తుతం 12 కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, 27 లైన్ల డబ్లింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ పనులన్నీ కలిపి 4,498 కిలోమీటర్ల పొడవు ఉంటాయి. వీటి కోసం ప్రభుత్వం రూ.70,231 కోట్లు ఖర్చు చేస్తోంది. రైల్వే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. గత నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో (పూర్తిగా లేదా పాక్షికంగా) 15 కొత్త రైల్వే లైన్లు, 49 లైన్ల డబ్లింగ్ పనుల కోసం 64 సర్వేలు చేపట్టారు. ఈ సర్వేలు పూర్తయితే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి మార్గం సుగమం అవుతుంది. ఈ పనులన్నీ కలిపి మొత్తం 6,967 కిలోమీటర్ల పొడవు ఉంటాయి' అని కేంద్రమంత్రి తెలిపారు.

# ఆ మూడు లెక్కేంటీ...

**గుంటూరు :** అమరావతి పరిధిలోని పలు గ్రామాలు మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోకి వచ్చాయి. ఇకపై ఈ గ్రామాల్లో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనులకు కమిషనర్ ఆమోదం తప్పనిసరి. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుతో పనులు వేగవంతం అవుతాయని, ప్రజలకు మేలు జరుగుతుందని అధికారులు తెలిపారు. అమృత్ 2.0 కింద తాగునీటి సరఫరా, మురుగునీటి కాలువల ఆధునికీకరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలోని గ్రామాలు మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ కిందకు వెళ్లిపోయాయి. ఇకపై ఈ గ్రామాల్లోని ప్రజలు మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనులకు సంబంధించి అనుమతులు తీసుకోవాలి. ఈ మేరకు అధికారాలను కమిషనర్‌కు బదలాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి పరిధిలోని పెనుమాక, నవులూరు, నిడమర్రు, ఉండవల్లి గ్రామాలు మినహా అన్ని గ్రామాలు పరిధిలోకి వచ్చాయి. సీఆర్‌డీఏ కార్యనిర్వాహక కమిటీ ఈ ప్రతిపాదనను ఆమోదించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకుముందు మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పలు అనుమతులకు సీఆర్‌డీఏ కమిషనర్ ఆమోదం తప్పనిసరిగా ఉండేది. ఇప్పుడు ఆ అధికారాలన్నీ కమిషనర్‌కే సంక్రమించాయి. ఈ మార్పుతో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనుల ప్రక్రియ వేగవంతం అవుతుందని భావిస్తున్నారు. ఈ అధికారాల బదలాయింపుతో స్థానిక ప్రజలకు, వ్యాపారవేత్తలకు మేలు జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇకపై కమిషనరే అన్ని అనుమతులను మంజూరు చేస్తారు. ఇది అమరావతి అభివృద్ధిలో ఒక ముఖ్యమైన



ముందడుగు అని చెప్పవచ్చు. ఇకపై అమరావతి పరిధిలోని గ్రామాల ప్రజలు.. భవన నిర్మాణాలు, లే అవుట్లకు అనుమతుల్ని ఓఓఅ నుంచి తీసుకోవాల్సి ఉంటుంది. వీటితో పాటుగా సఆమోదిత లేఔట్లలో ప్లాట్ల విభజన, టీడీఆర్ బాండ్లతో అదనపు అంతస్తుల ఏర్పాటు, క్వారీలకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్‌వోసీ) జారీ, సినిమా థియేటర్లకు ఎన్‌వోసీ జారీ, పెట్రోల్ బంకులు, ఫిల్లింగ్ స్టేషన్లకు ఎన్‌వోసీతో పాటుగా మిగిలిన మినహాయింపుల కోసం వచ్చిన దరఖాస్తులు కమిషనర్‌కు పంపాల్సిందే' అంటున్నారు. మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్‌కు సంబంధించి అమృత్ 2.0 పనులు త్వరలోనే ఊపందుకోనున్నాయి. ప్రభుత్వం ఈ పనులకు సంబంధించి తాజాగా మరోసారి టెండర్లు పిలుస్తోంది. బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో బిడ్లు మొదలయ్యాయి.. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 86 పనులు చేపట్టనున్నారు. అమృత్ 2.0 కింద పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థలను మెరుగుపరుస్తారు. అలాగే మురుగునీటి కాలువల ఆధునికీకరణ, పచ్చదనం పెంపు వంటి అంశాలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ పనులు పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో పాత ధరలతో టెండర్లు పిలిచింది.. దీంతో కాంట్రాక్టర్‌లు ఆసక్తిగా లేరు. ఈ క్రమంలో రివైజ్డ్ ధరలతో మరోసారి టెండర్లు పిలుస్తున్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో రూ.1,038 కోట్ల విలువైన 86 అభివృద్ధి పనులకు టెండర్లు ఆహ్వానించారు. ఈ పనుల్లో నీటి సరఫరా, సీవేజ్ మేనేజ్‌మెంట్, పార్కుల అభివృద్ధి వంటివి ఉన్నాయి. పన్నులు, జీఎస్టీ, సీనరేజి ఛార్జీలతో కలిపి మొత్తం వ్యయం రూ.1,595 కోట్లుగా అంచనా వేశారు. టెండర్లు దాఖలు చేయడానికి ఈ నెల 23 వరకు గడువు ఉంది. 27న ప్రైస్ బిడ్స్ తెరుస్తారు. ఈ 86 పనుల్లో 31 నీటి సరఫరాకు సంబంధించినవి. మరో 6 పనులు సీవేజ్ మేనేజ్‌మెంట్ (మురుగునీటి నిర్వహణ) కోసం కేటాయించారు. మిగిలిన 49 పనులు పచ్చదనం, పార్కుల అభివృద్ధికి ఉద్దేశించినవి.

## బాబు 19 నెలల పాలన.. 17 ప్రకృతి విపత్తులు

-మొదటిపేజీ తరువాయి

పిటిషన్లు ఎలా వేయించుకొని ఉపసంహరించుకుంటున్నాడు. ఇవన్నీ బెయిల్ షరత్తులు ఉల్లంఘించడం కాదా. ఈ అంశాలన్నీ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో వ్యవసాయం ఎలా ఉంది..రైతుల పరిస్థితి ఎలా ఉందన్నది చూస్తే బాధేస్తుంది..రాష్ట్రంలో పాలన సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్న రీతిలో పాలన సాగుతోంది. మా హయాంలో వ్యవసాయం పండుగలా ఉంటే..ఇవాళ చంద్రబాబు పాలనలో దండగలా మార్చారు. తుపాన్ కారణంగా నష్టపోయిన ఏ రైతుకు పైసా సాయం కూడా అందలేదు. దాదాపు 15 లక్షల ఎకరాలను తగ్గించి 4 లక్షల ఎకరాలకు కుదించారు. కుదించిన దానికి కూడా పైసా పరిహారం కూడా ఇవ్వలేదు. ఈ తుపాన్ పక్కన పెట్టండి. రోజు చంద్రబాబు నుంచి స్పీచ్‌లు వింటున్నాం. ఆ స్పీచ్‌లో ఏ పొద్దు కూడా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తాడే తప్ప రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు ఎప్పుడు ఇస్తాడో చెప్పాడు. నష్టపోయిన రైతులకు ఎప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాడో చెప్రప్పడు. పెట్టుబడి సాయం కింద పీఎం కిసాన్ కాక అన్నదాత సుఖీభవ అన్న పేరు పెట్టి ప్రతి ఏటా రూ.20 ఇవ్వాలి. రెండేళ్లలో రూ.40 ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.10 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. ఏ పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. గతంలో మా ప్రభుత్వం హయాంలో పాలనను గుర్తు తెచ్చుకుంటే ఇలాంటి సందర్భాల్లో వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం అరటి, చీని రైతుల కోసం ప్రత్యేక రైళ్లను నడిపించాం. అనంతపురం నుంచి ఢిల్లీ, తాడిపత్రి నుంచి ముంబాయి, నంద్యాల, కర్నూలు నుంచి గజియాబాద్, లక్నోకు ప్రత్యేక రైళ్లు నడిచాయి. దీని వల్ల రైతులకు దళారుల బెడద తగ్గింది. రవాణా ఖర్చులు దాదాపు 40 శాతం తగ్గింది. పెద్ద ఎత్తున ఎగుమతులు అందుబాటులోకి వచ్చాయి. ఆడబిడ్డ నిధి అంటూ 18 ఏళ్లు నిండిన ప్రతి చెల్లెమ్మకూ, ప్రతి అక్కకూ నెలనెలా రూ.1500 అన్నాడు, సంవత్సరానికి 18 వేలు అన్నాడు, రెండేళ్లయ్యింది రూ.36 వేలు ఇచ్చినాడా? అని అడుగుతున్నా. మామూలుగా ఆరోగ్యశ్రీ నడపడానికి నెలకు రూ.300 కోట్లు అవుతుంది. 18 నెలలు ఇంటూ 300 కోట్లు అంటే రూ.5400 కోట్లు. ఇచ్చింది ఎంత అని చూస్తే కేవలం.. ఈ మధ్య కాలంలో నేను ఎక్కువగా మాట్లాడి, వాళు కూడా స్ట్రైకులు చేస్తుంటే ఇచ్చింది ఎంత అని చూస్తే రూ.1800 కోట్లు. 3,600 కోట్ల బకాయిలు ఒక్క ఆరోగ్యశ్రీ బకాయిలు.

## మినీ కలెక్టరేట్లుగా డీడీఓ కార్యాలయాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించారు. కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నర్సీపట్నం నుంచి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, తెనాలి నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్, ఆత్మకూరు నుంచి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, టెక్కలి నుంచి మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, పెనుకొండ నుంచి మంత్రి సవితతో పాటు పలు చోట్ల ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "గాధీజీ మాటలే స్ఫూర్తిగా గ్రామాలను పట్టుగొమ్మలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు వెళు న్నాం. పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రజా పాలనకు అనుగుణంగా సంస్కరణలు తెస్తున్నాం. గత అయిదేళ్లలో పంచాయతీరాజ్ వ్యవస్థలో జరిగిన అన్ని పరిణామాలను మదింపు చేసి, అందరూ మెచ్చేలా సరికొత్త వ్యవస్థను తీసుకొస్తున్నాం. ఏళ్ల నుంచి పంచాయతీరాజ్ వ్యవస్థలో పదోన్నతులకు నోచుకోని సిబ్బందికి కూడా ఊరట నిస్తుంది. డీడీఓ కార్యాలయాల్లో ఆర్.డి.ఒ. స్థాయి అధికారిని నియమిస్తున్నాం. మినీ కలెక్టరేట్లుగా డీడీఓ కార్యాలయాల్లో అన్ని రకాల సేవలు అందుతాయి. డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసుల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించడం చాలా సులభం అవుతుంది. కింది స్థాయిలో జరిగే అభివద్ధిని ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుంటుంది. ప్రభుత్వం ఆదేశాలను త్వరితిగతిన క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు, ఫలితాలు సాధించేందుకు కార్యాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయి. దీంతో అధికారులు ప్రజలకు మధ్య మరింత దగ్గర సంబంధాలు ఏర్పడతాయి. ఇది పాలన పరంగానే ఎంతో మంచి ఫలితాలను ఇస్తుంది. ప్రతి డివిజన్లో డవలప్మెంట్ ఆఫీసర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖలోని అన్ని విభాగాలను ఈ కార్యాలయంలో ఏర్పాటు చేశాం. తద్వారా మండల పరిషత్ పాలన, గ్రామ పాలన పటిష్టంగా చేయడానికి ఉపయోగపడుతుంది. గ్రామ పంచాయతీ స్థాయిలో 7,244 క్లస్టర్లు రద్దు చేసి 13,350 గ్రామ పంచాయతీలను స్వయం పాలన సంస్థలుగా మార్చడం ద్వారా పంచాయతీలకు స్వయం నిర్ణయం అధికారం వస్తుంది. అన్ని పంచాయతీల్లో పంచాయతీ సెక్రటరీని నియమించడం పాలన సులభం అవుతుంది. 10 వేలు జనాభా దాటిన గ్రామ పంచాయతీల్లో ఒక గెజిటెడ్ ఆఫీసర్ ను పంచాయతీ డెవలప్మెంట్ అధికారిగా నియమించడం ద్వారా అధికారుల బాధ్యత పెరుగుతుంది. వర్చువల్‌గా ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, కలికిరి మురళీ మోహన్, ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్, చిత్తూరు మేయర్ ఎస్.అముద, చుడా ఛైర్మన్ కటారి హేమలత, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎస్పీ తుషార్ దూడీ, హస్త కళల కార్పొరేషన్ ఛైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ హయాంలో ఏపీ సర్వనాశనం..

**అమరావతి :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలకి ఒకటి, రెండుసార్లు బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో రావడం.. వెళ్లే ముందు ప్రెస్‌మీట్ పెట్టి దుష్ప్రచారాలు చేయడం జగన్‌కి ఆనవాయితీగా వస్తోందని ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం సంక్షేమం - అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని చెప్పుకొచ్చారు మంత్రి కొల్లు రవీంద్ర. ఏపీ ప్రజలందరూ ఆనందంగా ముందుకెళ్తుంటే జగన్ మాత్రం విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏదో ఆయనకు సంబంధించిన నాలుగు ఛానళ్లను అడ్డం పెట్టుకుని హంగామా చేస్తున్నారని విమర్శలు చేశారు. కనీసం ప్రెస్‌మీట్‌లో విలేకర్లు వేసే ప్రశ్నలకు కూడా జగన్ సమాధానం చెప్పలేక తప్పించుకుంటున్నారని ఎద్దేవా చేశారు మంత్రి కొల్లు రవీంద్ర. ఒకే గదిలో మూడు గంటల పాటు జగన్ ప్రెస్‌మీట్ పెట్టారని సెటైర్లు గుప్పించారు. ఈ రోజు నిర్వహించిన మీడియా సమావేశం ద్వారా ప్రజలకు ఏం చెప్పాలనుకున్నారని ప్రశ్నించారు. వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గురించి.. ఒక నరరూప రాక్షసుడు గురించి.. ఆయనని దేవతామూర్తిగా చూపించాలని చూస్తున్నారా..? అని ఎద్దేవా చేశారు. లేకపోతే మాజీ మంత్రి జోగి రమేశ్ లాంటి వ్యక్తులను అద్భుతమైన వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారా..? అని దెప్పిపొడిచారు. పరకామణి కేసులో వేంకటేశ్వరస్వామి హుండీలో నుంచి డబ్బులు కొట్టేసిన వారిని వెనుకేసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారా..? అని మంత్రి కొల్లు రవీంద్ర సెటైర్లు గుప్పించారు.

## విజయసాయికి చెక్ పెట్టిన టీడీపీ

**విజయవాడ :** మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి బీజేపీలో చేరాలని చేసిన ప్రయత్నాన్ని కొందరు అడ్డుకున్నారు. అయితే ఆయన ఎప్పుడో బీజేపీలో చేరాల్సింది. అయితే ఒక రకంగా వైసీపీ ఆడిన నాటకంలో ఇది వికటించిందంటున్నారు. విజయ సాయిరెడ్డి నేరుగా వైసీపీ నుంచి వచ్చి బీజేపీలో చేర్చుకునే పరిస్థితి లేదు. ఎందుకంటే చంద్రబాబు నాయుడు అవసరం బీజేపీకి ఉంది. కేంద్ర ప్రభుత్వంలో చంద్రబాబు అవసరం బీజేపీకి లేకపోతే 2014 ఎన్నికల్లో ఓటమి తర్వాత సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు చేరిన తరహాలోనే విజయసాయిరెడ్డి కూడా బీజేపీలో చేరే వారు. కానీ సాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుంటే టీడీపీ అంగీకరించదు. అందుకే బీజేపీలో ఆయన చేరికకు రెడ్ సిగ్నల్ పడిందంటున్నారు. బీజేపీలో చేరడానికే విజయసాయిరెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. అందుకే జగన్ కు వ్యతిరేకంగా ఏమీ మాట్లాడకపోయాని ఆయన చుట్టూ ఉన్న కోటరీపైన మాత్రమే విమర్శలు చేశారు. జగన్ ను మంచి నేతగానే ఇప్పటికీ మాట్లాడుతున్నారు. రెండు సార్లు రాజ్యసభ పదవి ఇచ్చిన జగన్ కు, అదే సమయంలో జగన్ ఆస్తుల చిట్టా అంతా తెలిసిన విజయసాయిరెడ్డి బంధాన్ని ఎవరూ అంత తేలిగ్గా తుంచలేరు. సాయిరెడ్డి వైసీపీ నుంచినేరుగా బయటకు వచ్చి బీజేపీలో చేరితే తప్పుడు సంకేతాలు వెళతాయని భావించి, ఆ పార్టీకి, రాజ్యసభకు రాజీనామా చేసిపడేశారు సాయిరెడ్డి. అయితే టీడీపీ మాత్రం సాయిరెడ్డిని జగన్ కోవర్టుగానే భావిస్తుంది. అందుకే బీజేపీలో సాయిరెడ్డి చేరికను అడ్డుకుందంటున్నారు. విజయసాయిరెడ్డి తనకు పవన్ కల్యాణ్ తో సత్సంబంధాలున్నాయంటున్నారు. చంద్రబాబు తో తనకు విభేదాలు లేవని చెబుతున్నారు. కానీ విజయసాయిరెడ్డిని ఎవరూ నమ్మడం లేదు. పార్టీలో చేర్చుకోవడానికి సిద్ధపడటం లేదు. సాయిరెడ్డి, జగన్ కు మాత్రమే కాదు వైఎస్ కుటుంబంతో ఆయనకు కొన్ని దశాబ్దాలుగా ఉన్న సంబంధాలు వేరు చేయలేనివి. ఆడిటర్ గా వైఎస్ కుటుంబానికి చెందిన ఆస్తులను పరిరక్షించేందుకు ఆయన కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి..సిపిఎం

### ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది వేల రూపాయలు మద్దతు ధరను అమలు చేయాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి

**ప్రజాజ్యోతి పత్తికొండ :** కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గురువారం మండల కేంద్రమైన పత్తికొండ పట్టణం లోని సిపిఎం పార్టీ కార్యాలయం నుండి స్థానిక ఆర్డీవో కార్యాలయం వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దస్తగిరి అధ్యక్షతన వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంది పంటకు మద్దతు ధర ఎనిమిది వేల రూపాయలు కొనుగోలు చేస్తామని చెప్పి ఇంత వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరకు అమ్ముకోవడం జరుగుతుందని ఇప్పటికే పండించిన టువంటి పంటకు టమోటా ఉల్లి పత్తి సజ్జా గిట్టుబాటు లేక రైతులు అప్పులు పాలయ్యారని కనీసం ప్రభుత్వం చెప్పిన టువంటి 8 0000 రూపాయలతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిటి వెంకట రత్నమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమ ండలి కాశన్న, రైతు సంఘం మండల అధ్యక్షులు రాజుల కారప్ప, వ్యవసాయ కార్మిక సంఘం బూజులు,సికామని, డివైఎఫ్ఐ దుగ్గేన్న, మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు రం గస్వామి, ఆటో వర్కర్స్ నాయకులు శేఖర్, సంజీవ్, హమాలీ వర్కర్స్ నాయకులు ఉరుకుందు, నడిపి రంగన్న, ఆనంద్, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు రంగనాథ తదితరులు పాల్గొన్నారు




# నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలు చేయకపోతే ఉద్యమిస్తాం

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.

**బద్వేల్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంతవరకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకపోతే డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పోరుమామిళ్ల మండల డివైఎఫ్ఐ కన్వినింగ్ కమిటీ ఎన్నిక చేయడం జరిగిందన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ..... ఎన్నికలలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని కానీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఒకటిన్నర సంవత్సరం పైబడి అవుతున్న ఇంతవరకు అమలు కాలేదన్నారు అందులో ముఖ్యంగా నిరుద్యోగ యువతకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఒకటి అన్నారు చదువుకున్న యువత ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో వేలకు వేల రూపాయలు కట్టుకుంటూ తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అటువంటి యువతకు ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగ భృతి చాలావరకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో అన్ని అమలు చేశామని చెప్తున్నారు అని నిరుద్యోగ భృతి సంగతి ఏమిటని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామన్న హామీ అమలు చేయాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే ఆదిల్ అనంతరం డివైఎఫ్ఐ పోరుమామిళ్ల మండల కమిటీ ఎన్నిక చేయడం జరిగిందిడివైఎఫ్ఐ పోరుమామిళ్ల మండల కన్వీనర్ గా ఎం సుందరయ్యను ఎన్నుకోవడం జరిగింది మరో పది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగింది.




# మహిళా మార్ట్ ద్వారా లాభాల పంపిణీ



**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పోరుమామిళ్ల మహిళా మార్ట్ ద్వారా లాభాల పంపిణీ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మొత్తం 1,095 స్వయం సహాయక సంఘాలకు చెందిన 10,959 మంది సభ్యులకు రూ.7,45,172/- విలువైన మెగా చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి రితేష్ రెడ్డి, డీపీఎం రఘునాథ్ రెడ్డి, ఏపీఎం వీరాంజనేయులు, సీసీలు, వి. ఓ. ఏ లు, ఎం ఎస్. ఓ. బి లు, మార్ట్-ఓ. బి లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్, పోరుమామిళ్ల మండల సొసైటీ అధ్యక్షుడు కల్లూరి కృష్ణారెడ్డి, కొండ రామకృష్ణారెడ్డి, పోరుమామిళ్ల టౌన్ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, సీతా వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ సెట్టెం ప్రతాప్, పుల్లపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ను దర్శించుకున్న మంత్రి బి.సి.జనార్దన్ రెడ్డి





**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ పట్టణం షిరిడీ సాయిబాబా దత్తాత్రేయ స్వామికి అభిషేకం నిర్వహించిన పూజా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ల మరియు భవనాలు శాఖల మంత్రివర్యులు బి.సి.జనార్దన్ రెడ్డి గురువారం ఉదయం దర్శించుకున్నారు. భక్తులతో కలసి ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కడప రిమ్స్ నందు రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే పుట్టా



**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** నిన్నటి రోజున సరస్వతి పేట కి చెందిన రైతు కూలీలు పొలం పని నిమిత్తం వెదురురు కి వెళ్లి, పనులు ముగించుకొని ఆటోలో ఇంటికి వెళ్తుండగా మైదుకూరు వద్ద కార్ ఢీకొని దాదాపు 12 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. అందులో కొందరు కడప రిమ్స్ హాస్పిటల్ నందు అడ్మిట్ అవ్వగా ఇవాళ హాస్పిటల్ కి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించటం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాయపడ్డ వారికి అందిస్తున్న చికిత్సను తెలుసుకొని, వెంటనే మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత వైద్యులకు మరియు హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ కి ఆదేశించటమైనది. అలాగే గాయపడ్డ వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన వైద్యం అందేలా చూస్తానని హామీ ఇవ్వటం జరిగింది. కొంతమంది వైద్య సిబ్బంది తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే సున్నితంగా హెచ్చరించి, హాస్పిటల్ కి వచ్చేటటువంటి రోగులకు సరైన సమయంలో మంచి వైద్యం అందేలా చూడాలని తెలిపారు.

# ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ధరలు



**ఎమ్మిగనూరు డిసెంబర్ 04(ప్రజా జ్యోతి ):** వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం వేరుశనగ, ఆముదాల ధరలు ఇలా ఉన్నాయి. వేరుశనగ క్వింటా కనిష్ఠ ధర రూ.5,491, గరిష్ఠ ధర రూ.8,070 వరకు నమోదైంది. ఆముదాలు కనిష్ఠంగా రూ.5,700, గరిష్ఠంగా రూ.5,870 వరకు అమ్ముడయ్యాయి. రైతులు పంటలను అమ్మకానికి శుభ్రమైన నాణ్యమైన సరుకును అమ్మకానికి తీసుకువచ్చి అధిక ధరలు పొందాలని యార్డు అధికారులు, వ్యాపారులు తెలిపారు.

# మానవత్వాన్ని చాటుకున్న కంబదూరు ఎస్ఐ లోకేష్.

### అనాథ మృతదేహానికి తన సొంత నిధులతో అంత్యక్రియలు..





**కంబదూరు డిసెంబర్: 4(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండలంలోని అందేపల్లి గ్రామంలో కంసలి అనసూయమ్మ వయస్సు రీత్యా గురువారం చనిపోవడం తో , ఆమె వారసులు ఎవరు లేనందున , ఎస్ఐ లోకేష్ కుమార్ తన స్వంత నిధులతో అంత్యక్రియలు జరిపించారు..మానవుడి దైనందిక జీవితంలో , హిందూ మత సంప్రదాయ సిద్ధాంతం ప్రకారం పుట్టుక ఎంత పవిత్రమైనదో, చావు కూడా అంతే ప్రాముఖ్యత సంతరించుకుందని ఆయన అన్నారు. ప్రాణం వదిలి భౌతికంగా లేకపోయినప్పటికీ , వారి ఆత్మ కొంత సమయం వరకు సంచరిస్తూ ఉంటుందని ఆధ్యాత్మిక నిపుణులు తెలియజేస్తుంటారని ఆయన చెప్పారు.అనాథ మృత దేహాలకు అంత్యక్రియలు జరపడం కూడా ఒక మంచి కార్యక్రమమేనని, ఆ కార్యక్రమాన్ని ఎస్ఐ లోకేష్ కుమార్ నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఆ గ్రామస్తులు కొనియాడారు.ఎస్ఐ లోకేష్ కుమార్ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ, పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తన వంతు చేయూతనిచ్చి ,సేవలను అందిస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# సజ్జల-చెన్నకేశ్వరెడ్డి మీట్ ఇన్‌సైడ్ పార్టీ డిస్కషన్






**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి ని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కత్రిమల చెన్నకేశవరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.జిల్లా పార్టీ పరిస్థితులు, కార్యకర్తల సమస్యలు, గ్రామస్థాయి నాయకత్వం బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి వంటి విషయాలను చెన్నకేశవరెడ్డి సజ్జల దృష్టికి తీసుకెళ్లారు.పార్టీ శ్రేణుల అభిప్రాయాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక, జిల్లా స్థాయి సవాళ్లపై కూడా సమావేశంలో విశ్లేషణాత్మకంగా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.చెన్నకేశవరెడ్డి వివరించిన అంశాలను సజ్జల రామకృష్ణారెడ్డి శ్రద్ధగా విని, త్వరితగతిన తగిన చర్యలు తీసుకునేలా హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పామిడి టౌన్ ఉపాధ్యక్షులు తుల్లా భాయ్, కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

# దాతల సాయంతో దివ్యాంగులకు జైపూర్ లెగ్స్



**తాళ్లపూడి, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి న్యూస్ :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని సుదీక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందమంది దివ్యాంగులకు జైపూర్ లెగ్స్, కాలిపర్స్ అందించడం జరిగింది. సుదిక్షన్ ఫౌండేషన్ వారి సహకారంతో చిడిపి దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాలకు మరియు ఇతర జిల్లాలకు చెందిన, 20 మంది దివ్యాంగులకు జైపూర్ లెగ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, వేములూరి రాజు ప్రభాస్ ల ఉన్నారు. ప్రత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించిన దాతలకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేసారు. కుత్రిమ అవయవాలు కావలిసిన వారు తమ సంస్థ ను సంప్రదించిన వారికి 9391089381 ఉచితముగ అందిస్తామని తెలియజేశారు

# జంగాలపల్లెలో దత్తాత్రేయ మందిరంలో వైభవంగా దత్త జయంతి వేడుకలు..

**చాగలమర్రి , డిసెంబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ ) :** జంగాలపల్లె గ్రామంలో దత్త జయంతి సందర్భంగా దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దాదాపుగా రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా పూజలు జరిపించారు.మొదటి రోజు స్వామికి అభిషేకం , సిద్ధ మంగళ స్తోత్రం , సాయి సచ్చరిత్ర కార్యక్రమాలు నిర్వహించారు.రెండవ రోజు సుంకు రమణ సతీమణి కాంచన దంపతులచే హెూమం నిర్వహించారు.అర్చన , అభిషేకము , నవగ్రహ హెూమాలు , జపాలు పూజారి చక్రపాణి శర్మ ఆధ్వర్యములో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా తరలివచ్చి దత్తాత్రేయ స్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.పూజ అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.గురువారం సాయంత్రం జంగాలపల్లె గ్రామంలో గ్రామం పురవీధుల గుండా దత్తాత్రేయ స్వామి పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రమణారెడ్డి , ప్రతాప్ రెడ్డి , దస్తగిరి రెడ్డి , శివారెడ్డి , సాయి సేవకులు సుంకు రమణ గుప్త సతీమణి కాంచన , తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి యువ నాయకులు ఎస్ రాజీవ్ కృష్ణ





**తాళ్లపూడి, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి న్యూస్ :** రైతన్న మీకోసం కార్యక్రమానికి బుధవారం గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త ఎస్ రాజీవ్ కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించారు అనంతరం నియోజవర్గానికి సంబంధించి పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించడం జరిగిందని తెలిపారు. టిడిపి పార్టీని మరింత పటిష్టంగా ముందుకు తీసుకు వెళ్ళేలా కృషి చేయాలని రాజీవ్ కి చంద్రబాబు సూచించారు

# కడప కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి మునిసిపల్ మెయిన్ స్కూల్‌లోని స్మార్ట్ కిచెన్‌ను సందర్శించారు



**కడప ప్రజాజ్యోతి డిసెంబర్ 4:** మనోజ్ రెడ్డి మునిసిపల్ మెయిన్ స్కూల్‌లోని స్మార్ట్ కిచన్‌ను సందర్శించారు కమిషనర్ వంటగది పరిసరాలను సమగ్రంగా పరిశీలించి, అక్కడి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిపెట్టారు. కిచెన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, శానిటేషన్ ప్రమాణాలకు అనుగుణంగా ఉంచాలని అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తరువాత అక్కడి విద్యార్థులతో కమిషనర్ గారు మాట్లాడి, వారికి అందుతున్న భోజనం రుచి, నాణ్యత మరియు పరిశుభ్రతపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు వెల్లడించిన కొన్ని సమస్యలను వెంటనే గమనించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యానికి ఆదేశించారు.నగరపాలక సంస్థ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు కొనసాగుతాయని కమిషనర్ తెలిపారు.

# అక్రమంగా నరికిన కలప స్వాధీనం



**తాళ్లపూడి, డిసెంబర్ 4, హేలాపురి న్యూస్ ప్రతినిధి :** తాళ్లపూడి మండలం పోచవరం గ్రామ పరిధిలో గల పోరంబోకు ప్రాంతంలో ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లను నరకడం, కలప తరలించడం నేరం కాబట్టి చెట్లను నరకడం నిలిపివేయాలని రెవెన్యూ అధికారుల హెచ్చరిక అందరికీ తెలిసిన విషయమే. పోచవరం గ్రామంలో అక్రమంగా నరికిన కలపను తహసిల్దార్ ఆదేశాల మేరకు స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు వీఆర్వో తెలిపారు

# ఘనంగా వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ జన్మదిన వేడుకలు




## హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు

## ఆశీస్సులు అందించిన పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం

**కాకినాడ జిల్లా డిసెంబర్ 4( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీ మూడో వార్డు కౌన్సిలర్,యువ నాయకులు బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు,గోవింద్ అభి మానులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు హాజరై ఘన సన్మానం చేసి,వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన కేకుని కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కౌన్సిల ర్లు,నాయకులు,మండల నాయకులు గోవింద్ కి కేకు తిని పించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా బది రెడ్డి గోవింద్ కిర్లంపూడిలో పీఏసీ స భ్యులు ముద్రగడ పద్మ నాభం నివాసానికి వెళ్లి ఆయన ఆశీ ర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ ప్రజా నాయకుడు బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు సుఖ సంతోషా లతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.తన జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి గోవింద్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోనాయకులు గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,పెంటకోట నాగబాబు,శిడగం వెంకటేశ్వరా వు,జు వ్విన వీర్రాజు, సామం తుల సూర్య కుమార్,కోరాడ ప్రసాద్,పైల విజయ్,బదిరెడ్డి వెంకన్నబాబు,దేగల చంద్రమౌళి ,పేకల జాన్,గొడుగు నాగేం ద్ర,వాడపల్లి శ్రీను,లోగీసు శేఖర్, సిరిపురపు రాజేష్,బీశెట్టి రా జా,దత్తి రాజా,బంటుపల్లి శ్రవణ్, రాచర్ల రమేష్,సామంతుల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేయించిన ఎస్సై టి .రామకృష్ణ



**తాళ్లపూడి, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతము మరియుఎదురుగా ఉన్న ఏటిగట్టు తుప్పలు తో నిండిపోవడంతో పాములు సంచరిస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించడం జరుగుతుందని తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోలీస్ స్టేషన్ ప్రాంతంలో పోలీస్ స్టేషన్, ఆసుపత్రి, వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు వస్తూ పోతూ ఉన్న నేపథ్యంలో విషపూరిత పురుగుల వలన ప్రజలకు ఎటువంటి హాని కలగకుండా చుట్టూ ఉన్న తుప్పలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయడంజరుగుతుందని తెలియజేశారు

# చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు ఆశిష్ లాల్



**తాళ్లపూడి, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి న్యూస్ :** రైతన్న మీకోసం కార్యక్రమానికి బుధవారం గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆశిష్ లాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆశిష్ తో చంద్రబాబు సరదాగా ముచ్చటించారు పార్టీకి యువతను మరింత చేరువ చేసేలా కష్టపడాలని సూచించారు

# ఆదోని వ్యవసాయ మార్కెట్లో ధరల వివరాలు



**ఆదోని డిసెంబర్ 04(ప్రజా జ్యోతి ):** వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం పత్తి, వేరుశనగ, ఆముదాల ధరలు ఇలా ఉన్నాయి. పత్తి క్వింటా కనిష్ఠ ధర రూ.4,000, గరిష్ఠ ధర రూ.7,539 పలికింది. వేరుశనగ కనిష్ఠ ధర రూ.4,400, గరిష్ఠ ధర రూ.7,684 వరకు నమోదైంది. ఆముదాలు కనిష్ఠంగా రూ.5,792, గరిష్ఠంగా రూ.5,982 వరకు అమ్ముడయ్యాయి.

# బెల్టు షాపులపై కేసులు నమోదు చేయాలి-బిజెపి

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,డిసెంబర్ 4 :** మండలంలోని బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయని కుక్కునూరు మండల బిజెపి కార్యకర్తలు,నాయకులు ఆరోపిస్తున్నారు.ఎక్కడ చూసినా మద్యం ఏరులై పాడుతుందని కూటమి ప్రభుత్వ బిజెపి నాయకులు,కార్యకర్తలు అంటున్నారు.స్కూటర్ పై,ఆటోలపై కిరణా షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారని కూటమి ప్రభుత్వ బిజెపి నాయకులు కార్యకర్తలు,ఆరోపిస్తున్నారు.వైన్ షాపులపై చర్య తీసుకోవాలని,ఎన్ని బెల్ట్ షాపులపై కేసులు నమోదు చేశారని ఎక్సైజ్ శాఖ వారిని అడగడం జరిగిందని అన్నారు.వైన్ షాపులలో డిజిటల్ పేమెంటు లేకపోవడంతో,చిన్న కూరగాయలు,తోపుడు బండ్లు వ్యాపారి వద్ద జరిగే డిజిటల్ పేమెంటు,వేళల్లో జరిగే వైన్స్ షాప్ దగ్గర ఎందుకు లేదని కూటమి ప్రభుత్వ బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు.ప్రతి క్వార్టర్ కు అదనంగా బెల్ట్ షాపులలో అమ్ముతున్నారని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వ కుక్కునూరు బిజెపి నాయకులు కోరుతున్నారు.కూటమి ప్రభుత్వం లో ఉంటూ బెల్టుషాపులపై మాట్లాడటం తప్పు ఒప్పుకున్నట్టేగా అంటూ మరి కొందరు ప్రశ్నిస్తున్నారు.ఒక పక్క తప్పు చేస్తూనే ఏమి తెలియనట్టు తప్పును చూపించటం దేనికి సంకేతం అని ప్రజలు అంటున్నారు.కూటమి ప్రభుత్వం లో బీజేపీ భాగస్వామి కాదా అని కొందరు ప్రశ్నిస్తున్నారు.కూటమి ప్రభుత్వ కుక్కునూరు బిజెపి నాయకుల పుణ్యాన బెల్ట్ షాపులను నిర్మూలిస్తే గ్రామాల్లో హాయిగా ఉంటుందని కష్టజీవులు కోరుతున్నారు.మరి బెల్టు షాపులను మూయిస్తారా ? లేక బిజెపి నాయకులు మధ్యలో ఆగిపోతార ? అనేది వేచి చూడాలి.

# ఘనంగా జరిగిన దత్తాత్రేయ స్వామి జయంతుత్సవాలు



**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక వైఎంఆర్ కాలనీలోని అవధూత దత్త పీఠం వారి సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో గురువారం దత్తాత్రేయ స్వామి వారి జయంతి మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం, పూజా, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు.కన్నులపండువగా అనఘాదేవి దత్తాత్రేయ స్వామి కళ్యాణం. స్థానిక శివాలయం సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో గురువారం శ్రీపాదవల్లభ సేవా సంఘం ఆధ్వర్యంలో దత్తజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకం, పూజా, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. దత్తాత్రేయస్వామి, అనఘాదేవిల ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి కల్యాణ మండపంలోని వేదిక పై ఆశీనులను చేశారు. సుహుహూర్తంలో వేదపండితుల మంత్రోచ్చారణలు. మంగళ వాయిద్యాల మధ్య ముత్యాల తలంబ్రాలతో అత్యంత వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అర్చకులు దత్తాత్రేయస్వామి మహిమలను ఆయన పూజించడం వల్ల కలిగే శుభాలను వివరించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించి స్వామి, అమ్మవారిని 'భక్తిశ్రద్ధలతో పూజించారు. డిస్కో రమణ ఆధ్వర్యంలో భక్తిగీతాలకు కోలాట ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. ఏర్పాట్లను శ్రీపాదవల్లభసేవా సంఘం అధ్యక్షుడు చింతకుంట జయచంద్ర, సభ్యులు, భక్తులు పర్యవేక్షించారు.

# ఉద్యోగ భద్రతతో కూడిన ఎంటీఎస్ ను అమలు చేయాలి





– పుల్లన్న

**నందవరం డిసెంబర్ 4(ప్రజా జ్యోతి):** సిఆర్ఎంటి లకు ఉద్యోగ భద్రతతో కూడిన ఎంటీఎస్ ను అమలు చేయాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా సిఆర్ఎంటి ల అర్హతలను దృష్టిలో ఉంచుకొని సిఆర్ఎంటి లకు రూ . 44570/- వేతనము చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ సిఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర నాయకులు పుల్లన్న , మండల నాయకులు ఉరుకుంద తెలిపారు. గురువారం మండల కేంద్రమైన నందవరం మండల విద్యాధికారి కార్యాలయము ముందు సిఆర్ఎంటి లు "ఆత్మ గౌరవ దీక్ష "కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు (1,2 )గోవిందు, రఘునాథ్ , మరి యు తహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రమును అందజే శారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్న అన్ని అర్హతలు సిఆర్ఎంటి లకు ఉన్నందున డీఎస్సీ నందు వారికి వెయిటేజ్ ఇవ్వాలని, అదేవిధంగా 2011 నుండి అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నామని కావున తమకు ఎంటిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షలో 14 సంవత్సరాలుగా విద్యావ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ ఇటు మండల విద్యాధికారులకు, అటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సమన్వయకర్తగా పని చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న 38 రకాల సేవలను అందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. సిఆర్ఎంటి లకు అదనపు పని భారాన్ని తగ్గించి, వివిధ జిల్లాలలో ఖాళీగా ఉన్న సిఆర్ఎంటి పోస్టులను భర్తీ చేయాలన్నారు. 9 సంవత్స రాలుగా ఏ విధమైన వేతనం పెంపుదల లేకుండా 2016 సం వత్సరంలో పిఏబి ఆమోదించిన 23,500/- వేతనాలుగా చెల్లిస్తున్నందువలన పెరిగిన అధిక ధరలతో కుటుంబ పోషణ కష్టతరంగా మారిందన్నారు. కావున తక్షణమే వేతనాలు పెంపుదల చేయాలన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 65 ప్రకారము 4034 సిఆర్ఎంటి లు స్కూల్ అసిస్టెంట్ అర్హతలతో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ బేసిక్ వేతనం 44570/- ల తో రాష్ట్ర పిఆర్సి నీ అనుసరించి ఎంటిఎస్ ను అమలు చేయాలన్నారు.అదేవిధంగా సిఆర్ఎంటి లకు ప్రభుత్వము నిర్దిష్ట జాబ్ చార్ట్ అమలు చేయాలన్నారు. విద్యాశాఖలో విలీనం చేయాలనీ, సిఆర్ఎంటిలు ఫీల్డ్ లెవల్లో పనిచేస్తున్నందున ట్రావెలింగ్ అలవెన్స్ లను పునరుద్ధరించాలన్నారు. పాఠశాల విద్య, సమగ్ర శిక్ష లో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ అర్హతలతో పనిచేస్తున్న సిఆర్ఎంటి లకు డీఎస్సీలో వెయిటేజ్ కల్పించాలన్నారు. పదవీ విరమణ వయసు 60 ఏళ్ల నుండి 62 ఏళ్లకు పెంచుతూ, పదవీ విరమణ తర్వాత వారికి గ్రాట్యుటీ ఇతర రిటర్మెంట్ బెనిఫిట్స్ ను అందించాలన్నారు. ఇతర ఉద్యోగులకు వర్తించే ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. సిఆర్ఎంటిలు ఎవరైనా అనారోగ్యంతో గాని, ప్రమాదవశాత్తు కానీ మరణిస్తే ఎక్స్ గ్రేషియా 10 లక్షలు మరియు ఆ కుటుంబంలో అర్హులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వము పరిష్కరించాలని కోరుతూ ఈనెల 8వ తేదీన జిల్లా కలెక్టరేట్ల వద్ద, డిసెంబర్ 22వ తేదీన విజయవాడ నందు పెద్ద ఎత్తున జరుగు "ఆత్మ గౌరవ దీక్ష "ను ప్రతి సిఆర్ఎంటి విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటిలు పుల్లన్న, ఉరుకుంద, అనిల్ కుమార్, మహేశ్వరి పాల్గొన్నారు.

# ఇంటి పట్టా కోసం మహిళ నిరసన



**ఎమ్మిగనూరు డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి ) :** పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఇల్లు కట్టుకోవడానికి స్థలం ఇవ్వలేదని గోవిందమ్మ అనే మహిళ కార్యాలయం ఎదుటే గుడిసె వేసేందుకు సిద్ధమైంది. ఇంటి స్థలం ఇచ్చేంతవరకు తహసీల్దార్ కార్యాలయం ముందే ఉంటానని నిరసనకు దిగింది. అయితే గతంలో ఆమె కుమారుడు పెద్దింటి అమ్మాయిని ప్రేమించిన కారణంగా గ్రామస్తులు తనను బట్టలు ఊడదీసి కొట్టారని ఆరోపించింది. దీంతో కలెక్టర్, ఎస్పీ తనకు న్యాయం చేయడానికి ఎమ్మిగనూరులో సొంత స్థలం, ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారట. సంవత్సరం గడిచినా ఏమీ ఇవ్వకపోవడంతోక సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు సి రంగయ్య తో ఆమె ధర్నాకు తాసిల్దార్ ఆఫీస్ ముందు ఆందోళన చేపట్టింది. అందుకు తాసిల్దార్ స్పందించి త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విరమించింది.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి - కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**డిసెంబర్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 7 మంది పేదలకు 21లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు మాజీ నగర మేయర్ నందిమండలం భాను శ్రీ పంపిణీ చేశారు. ప్రభుత్వం ద్వారా సహాయం అందుకున్న లబ్ధిదారులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక స్థోమత లేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవినిలా నిలుస్తోంది. ఆర్థిక పరిస్థితి బాగాలేక చికిత్స చేసుకున్న వారు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్నా, వారికి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు నిధులు మంజూరు చేస్తున్నారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

# జిల్లాలో అట్టహాసంగా డిప్యూటీ డివిజనల్ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమం

చిత్తూరు నుంచి వర్చువల్‌గా 77 డిడివో కార్యాలయాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం, పంచాయరాజ్, గామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్‌కల్యాణ్

ఆత్మకూరులో డిడివో కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరులో శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, కావలిలో శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన డిడివో కార్యాలయాలు, హాజరైన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు

డిప్యూటీ సీఎం కొణిదల పవన్‌కల్యాణ్‌తో వర్చువల్‌గా మాట్లాడిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**డిసెంబర్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో గ్రామీణ వ్యవస్థను మెరుగుపరిచేందుకు సీఎం చంద్రబాబునాయుడు గారి ఆమోదం మేరకు మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అత్యంత వేగవంతంగా సఫలీకృతం చేయడం పట్ల డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆనం.డిడివో కార్యాలయాల ఏర్పాటుతో దశాబ్దాలుగా ఎటువంటి మార్పులు లేని పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టం... ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభతరం. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, వైద్యం, విద్యారంగం పరంగా మొదలైన కనీస వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం. డిడివో కార్యాలయాల ఏర్పాటుతో ఎప్పటి నుంచో ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు లభించడం పట్ల ఉద్యోగుల్లో ఆన ందం. రాష్ట్రవ్యాప్తంగా డిడివో కార్యాలయాలకు శాశ్వత భవనాలు ఏర్పాటుచేసేలా, ఒకే తరహా డిజైన్లతో భవనాలు రూపొందించేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎంకు సూచించిన మంత్రి ఆనం. మంత్రుల సూచనల పట్ల సానుకూ లంగా స్పందించిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్. దేశానికి వెన్నెముక అయిన గ్రామీణ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

# ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ప్రజాదర్బార్ కార్యక్రమంలో విరివిగా వచ్చిన వినతులు



**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రజలకు తాను ఎప్పుడూ అందుబాటులోనే ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికే తన మొదటి ప్రాధాన్యత అని, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. నేడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని కలిసి తమ సమస్యలను తెలియజేశారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ప్రజా సమస్యలపై స్పందించి పరిష్కరిం చాలంటూ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆదేశించారు. తాను ప్రతిరోజు ప్రజలకు అందుబా టులో ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు.

# గుడినరవ టిడిపి యువ నాయకులు బి. రాజా యాదవ్, బి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన విపిఆర్ నేత్ర వైద్య శిబిరం.







**ఉదయగిరి డిసెంబర్ 4( ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి మండలం తిరుమలాపురం పంచాయతీలోని గుడినరవ గ్రామంలో వి పి ఆర్ నేత్ర శిబిరం బుధవారం గుడినరవ టిడిపి యువ నాయకులు బాలిబోయిన రాజా, ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వి పి ఆర్ నేత్ర వైద్య పరీక్షలకు 200 నుండి,300 మంది వరకు ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.అలానే అద్దాలు కూడా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ... నెల్లూరు జిల్లా పార్లమెంటు సభ్యులు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రజల సమస్య తమ సమస్యగా మలుచుకుని.. ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ఉచితంగా నిర్వహిస్తూ.. ముందుకు సాగుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నీ గుర్తుపెట్టుకుని మేట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క గ్రామ గ్రామానికి, విపిఆర్ నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తూ... అనేక పేద ప్రజలకు సేవలు చేస్తూ... ముందుకు వెళ్తున్నారని ఆయన కొనియాడారు. విపిఆర్ నేత్ర అనే కార్యక్రమం జర్మనీ టెక్నాలజీతో కూడిన పరికరాలు.. తీసుకొచ్చి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి వేమరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని తెలిపారు. అలానే ఉదయగిరి నియోజవర్గ శాసనసభ్యులైనటువంటి కాకర్ల సురేష్ సాం ధ్యంలో అనేక సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో, టిడిపి యువ నాయకులు, బాలి బోయిన రాజా యాదవ్, బోడ్డు ప్రసాద్ యాదవ్, బాలిబోయిన చిన్న య్య యాదవ్,చింతన బోయిన బాలకృష్ణ యాదవ్ ,అంబటి బ్రాహ్మ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కండలేరు జలాశయం వద్ద నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కండలేరు జలాశయ అధికారులను ఆదేశించారు.



**డిసెంబర్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):** దిత్వా తుఫాను నేపథ్యంలో భారీగా కురుస్తున్న వర్షాలకు కండలేరు జలాశయానికి ఎగువ నుంచి వరదనీరు వచ్చి చేరుతుంది. ఈ నేపథ్యంలో గురువారం కండలేరు జలాశయాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పరిశీలించారు. డ్యాం కెపాసిటీ, క్రస్ట్ గేట్లు, మోటారు పనితీరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కండలేరు జలాశయంలో 60 టీఎంసీల నీరు ఉందని, ఎటువంటి ఇబ్బంది లేదని ఎస్ ఈ సుబ్రహ్మణ్యేశ్వర రావు కలెక్టర్ కు వివరించారు. ఎగువ నుంచి వస్తున్న వరదనీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ నీటిని విడుదల చేయాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కండలేరు సమీప గ్రామాల్లో రెవిన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సహాయక చర్యలు తీసుకోవాలని నెల్లూరు ఆర్డీవో అనూషకు సూచించారు. ప్రధానంగా పొదలకూరు, మనుబోలు, వెంకటాచలం మండలాల్లోని గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బోట్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎస్ ఈ సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఆర్డీవో అనూష, పలువురు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

# సోమశిల లో 71.6 టీఎంసీ ల నీటి నిల్వ

## సోమశిల కు పై తట్టు ప్రాంతాల నుండి తగ్గిన వరద,గరిష్ట నీటి నిల్వకు సన్నాహాలు



**డిసెంబర్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి).:** నెల్లూరు జిల్లా సోమశిల జలాశయంలో 71.61 టీఎంసీల నీటి నిల్వ ఉందని అధికారులు తెలిపారు.జలాశయంలోకి పెన్నా నది లోతట్టు ప్రాంతాల నుంచి 21,186 క్యూసెక్కుల ప్రవాహం వస్తుందని తెలిపారు.జలాశయం నుంచి పెన్నా నదిలోకి, ఉత్తర కాల్వకు, కండలేరు వరద కాల్వకు 4900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్నారు. తుపాను తీవ్రత వల్ల వరద ప్రవాహం భారీ స్థాయిలో లేకపోవడంతో నీటి నిల్వను క్రమేపి పెంచుతున్నట్లు చెప్పారు.

# ఘంటసాల వెంకటేశ్వరరావు 104 జయంతి ఉత్సవాలు



**ఆళ్లగడ్డ డిసెంబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్ :** డిసెంబర్ 4వ తేదీ గురువారం ఉదయం 11గంటలకు ఆళ్లగడ్డ గవర్నమెంట్ కాలేజీ ఎదురుగా టి బి రోడ్డు నందు అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు చిత్రపటానికి104వ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి , గ్యాస్ పుల్లయ్య, వారి చేతుల మీదుగా పూలమాల సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లలితకళా సమితి వ్యవస్థాపకుడు బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులకు మరియు ఘంటసాల అభిమానులకు కండువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షునిగా పుల్లయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, శ్రీనివాసరెడ్డి, సాంబశివరెడ్డి, గురెడ్డి కృష్ణారెడ్డి, నాగరాజు మౌలాలి, సంజీవరెడ్డి, స్టిక్కర్ నారాయణ కృష్ణమాచారి, కృష్ణయ్య నారపురెడ్డి సుధాకర్ రెడ్డి రామచంద్రుడు. భాష. గుర్రప్ప అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో కాంస్య పథకం




**ఆళ్లగడ్డ డిసెంబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్ :** చిత్తూరులో జరుగుతున్నటువంటి 12వ రాష్ట్ర స్థాయి సీనియర్ మెన్ అండ్ వుమన్ రెజ్లింగ్ పోటీలలో బాలుర విభాగంలో 62 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో పి ,తిరుమల , మూడవ స్థానం( బ్రాంజ్ మెడల్ ) సాధిం చడమై న ది, మెడల్ సాధించిన సందర్భంగా నేషనల్ రిఫరీ సీతారాం గారు మరియు నంద్యాల జి ల్లా కోచ్ డిపి సుబ్బరాయుడు అభినందనలు తెలిపారు,

# ఆగస్తీశ్వరాలయంలో అంగరంగ వైభవంగా పౌర్ణమి వేడుకలు



**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం ప్రొద్దుటూరు మన ఆగస్త్యేశ్వర ఆలయంలో ఈరోజు పౌర్ణిమ శుభ దినము కనుక ఆలయంలో స్వామివారికి అమ్మవారికి తెల్లవారుజామున నుండి స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అమ్మవారికి కుంకుమార్చనలు అలాగే ఉదయం 6 గంటలకు గోపూజతో ప్రారంభమై చండీ మహా హెూమములు చాలా ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమములు సహాయ కమిషనర్ ఆలయ ఈవో జే వెంకటసుబ్బయ్య ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి అలాగే పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములచే ఘనంగా జరిగాయి.

# పీఎం ఆవాస్ యోజన కింద 78 గృహాలు మంజూరు



**ఆళ్లగడ్డ డిసెంబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్ :** పీఎంఏవై 2.0 క్రింద ఆళ్లగడ్డ అర్బన్ కు 78 నూతన గృహాలు మంజూరైనట్లు ఎంపీడీవో నూర్జహాన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను అధికారులు పరిశీలించి లబ్ధిదారులకు శాంక్షన్ లెటర్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి హరి గోపాల్, డి.ఈ విజయ బాబు, ఏ .ఈ చిన్న కొండయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, వార్డ్ అమినిటీ సెక్రటరీ యశ్వంత్, డీఈవో ఇలియాస్ పాల్గొన్నారు.

# ఉదయగిరి మండలంలో గ్రామ కమిటీల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్.!





## ప్రజల వద్ద నుండి వినతల స్వీకరణ..!

## సమిష్టిగా పనిచేద్దాం పార్టీ అభ్యున్నతికి తోడ్పడదాం!

**ఉదయగిరి డిసెంబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్) :**ఉదయగిరి మ ండల పరిధిలోని పలు పంచాయతీలలో నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశాల్లో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామాల అభి వృద్ధికి పార్టీలో తేడాలు లేకుం డా అందరూ కలిసికట్టుగా ముం దుకు రావాలనే పిలుపును ఆయన అందించారు. అభివృద్ధి పథంలో గ్రామాలు దూసు కెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. గురువారం నాడు ఉదయగిరి మండలంలోని గంగులవారి చెరువుపల్లి, గంగులవారి చెర్లోపల్లి పంచాయతీలలో టిడిపి గ్రామ కమిటీల ఏర్పాటు కోసం జరిగిన సమావేశాలకు కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి నిస్వార్థంగా పనిచేసిన బూత్ ఏజెంట్లు, పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులు, అలాగే సభ్య త్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న నాయకులను ఎమ్మెల్యే స్వయంగా అభినందించారు. వారి సేవ లను ఆయన ప్రత్యేక ంగా ప్రశంసిస్తూ, పార్టీ తరపున ఎల్లప్పు డూ అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. తదుపరి గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగారెవెన్యూ సమస్యలుభూసంబంధిత సమస్యలు ,గ్రామంలో మౌలిక వసతుల లోపం,సీసీ రోడ్ల అవస రం,తాగునీటి సమస్య,విద్యుత్ సరఫరాలో అంతరా యాలు వంటి విషయాలను గ్రామ ప్రజలు వివరించారు. వాటిని శ్రద్ధ గా విన్న ఎమ్మెల్యే ఈ సమస్యల పరిష్కారానికి అత్యంత వేగం గా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరా లు, అభివృద్ధికి సంబంధించిన అంశాలు తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేస్తామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. అనంతరం టిడిపి మండల నాయకులు, గ్రామ నాయకుల సమక్షంలో ప్రతి పంచాయతీలో గ్రామ కమిటీలను సక్రమంగా ఎంపిక చేసి ఏర్పాటు చేశారు. పార్టీ బలోపేతం కోసం బాధ్యతలు స్వీకరించిన కొత్త కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.

# మైనగానిపల్లిలో దళిత మహిళ మృతి

## బాధిత కుటుంబానికి 5,000 ఆర్థిక సహాయం-జ్ఞానవృక్ష ట్రస్ట్ భరోసా

**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 4 :**గుడిబండ: మండల పరిధిలోని మైనగానిపల్లి గ్రామా నికి చెందిన దళిత మహిళ నాగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతిపై గ్రామస్థులు, బంధువులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పలువురు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. నాగమ్మ కుమారుడు మం జునాథ్‌కు వరప్రసాద్ వ్యక్తిగతంగా ?3,000, బలిజ సంఘం సభ్యులు ?2,000 ఆర్థిక సహా యం అందజేశారు. మొత్తం 5,000 నగదు సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. భవిష్యత్తులో అవసరమైన ఏవైనా సహాయ సహకారాలు అందించేందుకు జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ తరపున హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సానుభూతి కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్, మాజీ బీజేపీ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ ఎస్. చంద్రశేఖర్, గోపాల్, లక్ష్మీకాంతప్ప, కిష్టప్ప, చిత్తయ్య, నాగేంద్రప్ప, గోపాల్, రంగధామ, తిమ్మరాజు, మంజునాథ్, సనప, నాగరాజ్, బాబు, రేవంత్, పండప్ప, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, “సమాజంలో మానవతా విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉంది. బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత” అని పేర్కొన్నారు.

# ఉత్కంఠ భరితంగా పాలకేంద్రం ఎన్నికలు.



**రుద్రవరం డిసెంబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం ఎస్ పాలకేంద్రం ఎన్నికలు గురు వారం ఉత్కంఠ భరతంగా జరిగాయి. ఈ ఎన్నికల సందర్భంగా పోలీసులు భారీగా మోహ రించడంతో ఏమి జరుగుతుందోనని ప్రజల్లో ఉత్కంఠత నెలకొంది. అలాగే రుద్రవరంలో నివా సముంటున్న ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డిని ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు గృహ నిర్బంధం చేశారు. దీంతో ప్రజల్లో మరిం త భయాందోళనలను నెలకొన్నాయి. మండలంలో గత కొద్దిరోజులుగా పాల ఉత్పత్తుల పరస్పర సహకార సంఘాల ఎన్నికలు సాగుతున్నాయి. అయితే వాటిని అడ్డుకున్నందుకు వైఎస్ఆర్సిపి వర్గీయులను నామినేషన్‌వేయకుండా అడ్డుకునేందుకు టిడిపి నాయకులు వివిధ రకాలుగా ప్రయత్నించారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని రుద్రవరం ఎస్ పాలకేంద్రం ఎన్నికల నామినేషన్ ప్రక్రియ చేపట్టారు .అయితే వాటిని అడ్డుకునేందుకు పాలకేంద్రం వద్ద, అటువైపు రాకపోక లు సాగించే దారులను నిర్బంధించి పోలీసులు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అయితే అవరోధాలు అడ్డుకట్టలు దారుల మూసివేతలు అధికమించి వైఎస ఆర్సిపి సానుభూతిపరులు పాల కేంద్రం ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేశారు. నిర్ణీతస మ యం వరకు వేచి చూసిన వారికి పోటీగా మరెవ్వరు నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో ఎంతోతమపార్టీవారే ఏకగ్రీవంగాగెలిచినట్లుగావైఎస్ఆర్సిపి వర్గీయులుసంబరాలు నెలకొన్నాయి.

# వరి పంటపై రైతు శిక్షణ కార్యక్రమం..!డా. ఎన్. కృష్ణ ప్రియ



**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. ఎన్. కృష్ణ ప్రియ ఆధ్వర్యంలో, రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో చేపాడు మం డలం, సిద్ధరెడ్డి పల్లి గ్రామంలో వరి పంట ఉత్పత్తి సాంకేతికతలపై శిక్షణ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంలో రైతులకు ఎం టి యు – 1426 వరి మినికిట్ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ ఎం. ప్రకాశ్, అమీర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# “రాష్ట్రవ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి ప్రారంభోత్సవ” (డి .డి.ఓ.)కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటివెంకటరెడ్డి”



**నెల్లూరు డిసెంబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ దవలప్మెంట్ అధికా రి కార్యాలయాలను చిత్తూరు జిల్లా నుంచి వర్చువల్ విధానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రారం భిం చారు. ఆత్మకూర్ మున్సిపాలిటీ కార్యాలయం పక్కన తాత్కాలిక డి.డి.ఓ కార్యాలయాన్ని అధికా రులు,పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనా రాయణ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ ర రెడ్డి గారు మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మన్నేటి వెంక రెడ్డి గారు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు జరిగా యని తెలియజేశారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో మునిసిపాలిటీ లలో పలు పెనుమార్పులు తీసుకురావటం జరిగినది.

# సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో అన్నపూర్ణ దేవి జయంతి

## స్కూల్ కరస్పాండెంట్ శ్రీ దండు భాస్కర్ యాదవ్



**తుగ్గలి డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల కేంద్రమైన స్థానిక సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో అన్నపూర్ణ దేవి జయంతినీ నిర్వహించడం జరిగినది ... ఈ జయంతి గురించి సాధనా విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీ దండు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూఇది ప్రతి సంవత్సరం మార్గశీర్ష మాసంలో పౌర్ణమి నాడు వస్తుంది. ఇది శ్రేయస్సు మరియు శాంతిని తెస్తుంది. అన్నపూర్ణ జయంతి: అన్నపూర్ణ దేవి, పార్వతీ దేవి రూపంగా భావించబడే, ఆహారం మరియు పోషణకు దేవత. మార్గశీర్ష పూర్ణిమ నాడు ఆమె జన్మించినందున, ఈ పండుగను జరుపుకుంటారు. ఎప్పుడు జరుపుకుంటారు: ఇది ప్రతి సంవత్సరం హిందూ క్యాలెండర్ ప్రకారం మార్గశీర్ష మాసంలో పౌర్ణమి నాడు వస్తుంది. 2025లో: 2025లో, అన్నపూర్ణ జయంతి డిసెంబర్ నెలలో జరుపుకుంటారుప్రాముఖ్యత: అన్నపూర్ణ దేవిని పూజించడం వల్ల జీవితంలో శ్రేయస్సు మరియు శాంతి లభిస్తాయి. ఎలా పూజిస్తారు: అన్నపూర్ణ దేవిని వంటగదిలో ఈశాన్య మూలలో లేదా భోజన ప్రాంతంలో పూజించవచ్చు. అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు ఈ అన్నపూర్ణ దేవి ఉత్సవాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు, బాలికలకు రక్షణ కవచం-శక్తి యాప్





**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లా పోలీస్ యంత్రాంగం మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, పాఠశాలలు మరియు కళాశాలల్లో, వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లలో, మహిళలు ఉద్యోగాలు చేసే కంపెనీలలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని సి.కె దిన్నె సి.ఐ బాలమద్దిలేటి తెలిపారు. ఈ యాప్ యొక్క ప్రాముఖ్యత మరియు దానిని ఎలా ఉపయోగించాలనే దానిపై కొప్పర్తి పారిశ్రామిక వాడ లోని టెక్సానా కంపెనీలో వివిధ ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు గురువారం చింతకొమ్మదిన్నె సి.ఐ బాలమద్దిలేటి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

'శక్తి' యాప్ ఎలా ఉపయోగించాలి... ఏదైనా అపాయం లేదా అనుకోని ఘటన జరిగి ప్రమాదంలో ఉన్నపుడు 'శక్తి' యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చన్నారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ కు కాల్ చేసిన కేవలం 10 నిమిషాల్లో మీ చెంతకు పోలీసులు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను సి.ఐ బాలమద్దిలేటి గుర్తు చేశారు.డయల్ 100/112 (అత్యవసర సహాయం)చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ)గృహ హింస 181మహిళ వేధింపులు 1091సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930సైబర్ మిత్రప్రతి మహిళ తమ భద్రత కోసం ప్రభుత్వ కల్పించిన చట్టాలను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వివరించి, వారిని చైతన్యవంతులను చేశారు.

# అఖిలభారత పులుల అంచనా కార్యక్రమం.



**రుద్రవరం డిసెంబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం నల్లమల అడవుల్లో అఖిలభారత పుల్ల అంచనా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రేంజి అధికారి ముర్తుజావలి తెలిపారు. గురు వారం ఆయన మాట్లాడుతూఅఖిల భారత పులుల అంచనా 2026 లో భాగముగా నల్లమల అటవి ప్రాంతములోని రుద్రవరం అటవిక్షేత్రం పరిధిలో డిసెంబర్ 1 నుంచి పులుల గణన ప్రక్రియ మొదలయింది. ఇంధులో ఫేస్ 1 లోని 8 రోజుల ప్రోటోకాల్ లో భాగముగా మొదటి 3రోజులు ప్రతి బీట్ పరిధిలో రోజు 5 కిమి చొప్పున మొత్తం 15 కిలోమీటర్లు కాలి బాటన నడుస్తూ అటవీ సిబ్బంది మాంసహార జంతువులు అయిన పులి , చిరుత , ఎలుగు బంటి, రేసుకుక్క , అడవిపిల్లి వంటి వాటి యొక్క ప్రత్యక్ష ఆనవాలు మరియు పరోక్ష ఆనవాలు అయినటు వంటి పెంటికలు,పాదముద్రలు, చెట్లను గీకినా గుర్తులను సేకరించడం జరుగుతోంది. శాఖహర జంతువులను గుర్తించెందుకు ప్రతి బీట్ పరిధిలో 3 రోజులు ఉదయాన్నే 2 కిలోమీటర్లుఒకే దిశగా కాలి బాటన నడుస్తూ దుప్పి, అడవి పంది, కొండగొఱ్ఱె, కణితి వంటి శాఖహర జంతువులను మరియు వాటి పెంటికలను అటవీ సిబ్బంది నమోదు చేసి అటవీ ప్రాంతం సహజ ఆవాసం ను అంచనా వేయుటకు వృక్ష సంపదను, గడ్డి రకాలను, ఔషద మొక్కలను యాప్ లో నమోదు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం రుద్రవరం రేంజ్ లోని 14 బీట్స్ పరిధిలో 210 కిలోమీటర్లు దూరం ను మాంసాహార జంతువుల అంచనా కోసం అటవీ సిబ్బంది కాలిబటన నడవటం జరిగింది. శాఖహార జంతువుల అంచనా సమయంలో చివరి రోజు రాబందుల కొరకు సర్వే చేయడం జరుగుతుంది. ఈ సారి 2026 లో మెగా హెర్బీవోర్ జాబిత లో అడవి దున్న ను కొత్తగా చేర్చటం జరిగింది.

# ఘనంగా పదవి విరమణ సన్మాన కార్యక్రమం





**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణ మున్సిపాలిటీ నందు పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఎం.సిద్ధప్ప మరియు కె.రామాంజనేయులు కి సన్మాన కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో గురువారం పాత మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ ఎస్.ప్రసాద్ గౌడ్, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్.నరసింహుడు హాజరు అయ్యారు. సభాధ్యక్షులుగా సిఐటియు పట్టణ అధ్యక్షులు బి.మాణిక్యం శెట్టి వ్యవహరించగా సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్న సిద్ధప్ప రామాంజనేయులు 20 సంవత్సరాలకు పైగా అంకితభావంతో పనిచేస్తూ పట్టణ ప్రజలకు విశిష్ట సేవలు అందించారని కొనియాడుతూ వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడవాలని ఆకాంక్షించారు. సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి,టి.శివరాం మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ కార్మికుల పక్షపాతిగా పని చేస్తున్నారని ఇటీవల కాలంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు రావడంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మున్సిపల్ కమిషనర్ ఎస్.ప్రసాద్ గౌడ్ కృషి మరువలేనిది అన్నారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తూ ఆప్కాస్ లో పదవీ విరమణ పొందుతున్న కార్మికులకు ప్రభుత్వం నుండి ఎటువంటి బెనిఫిట్స్ లేక వారి జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబంలో కూడా ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కమిషనర్ కు విన్నవించారు.అనంతరం సన్మాన గ్రహీతలను పూలమాలలు శాలువాలతో సన్మానించారు.కేకు కట్ చేసి వారికి తినిపించి కార్యాలయం గేటు దాకా సాదరంగా సాగనంపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు పి.రామాంజనేయులు, పట్టణ ఉపాధ్యక్షులు నక్కి శ్రీకాంత్,మండల కన్వీనర్ ఏవి.భాస్కర్ రెడ్డి,కో కన్వీనర్ బి.నాగమద్దయ్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎల్లయ్య కుల్లయప్ప శానిటేషన్ ఇన్స్పెక్టర్ సునీల్ బాబు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు హనుమంత్ రెడ్డి మల్లన్న,హనీఫ్, విజయ్ కుమార్ రెడ్డి,హరిప్రసాద్ రెడ్డి మేస్త్రీలు లక్ష్మీరెడ్డి దేవదానం సుధాకర్ మున్సిపల్ యూనియన్ నాయకులు గోవిందు యేసు రత్నం హైమారావు ఆవులయ్య ఓబులేసు రామాంజి వెంకటేశు రంగనాయకులమ్మ మాలతి లలితమ్మ రామలక్ష్మి సరళ పద్మావతి తిరుపాలమ్మ నిర్మలమ్మ మాదక్క అనిత వరలక్ష్మి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు, బాలికలకు రక్షణ కవచం -'శక్తి' యాప్

**సి.కె. దిన్నె సి.ఐ బాలమద్దిలేటి**





**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి, డిసెంబర్ 4 :** జిల్లా పోలీస్ యంత్రాంగం మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తునా కడప జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాఠశాలలు, కాలేజీలు, వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లు, కంపెనీల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.ఈ క్రమంలో, 'శక్తి' యాప్ మహిళలు, బాలికలు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సాయం పొందడానికి చాలా కీలక పాత్ర పోషిస్తుందని సి.కె. దిన్నె సి.ఐ బాలమద్దిలేటి తెలిపారు. గురువారం కొప్పర్తి పారిశ్రామిక వాడలోని టెక్సానా కంపెనీలో పనిచేస్తున్న మహిళలకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

'శక్తి' యాప్ ఉపయోగం ఏంటి? ఎలా వినియోగించాలి?

ఏ విధమైన అపాయం ఎదురైనా, 'శక్తి' యాప్‌లోని బటన్ నొక్కడం లేదా 112 నెంబర్‌కు కాల్ చేయడం ద్వారా వెంటనే పోలీసులకు సమాచారం చేరుతుంది.కేవలం 10 నిమిషాల్లో పోలీసుల బృందం అక్కడికి చేరుకుని సహాయం అందిస్తుందని సి.ఐ వివరించారు.

మహిళల రక్షణ కోసం అవసరమైన హెల్ప్‌లైన్ నంబర్లు

డయల్ 100/112 %-% అత్యవసర సహాయం

1098 – చైల్డ్ లైన్ (పిల్లల రక్షణ)

181 – గృహ హింస ఫిర్యాదులు

1091 – మహిళల వేధింపులపై ఫిర్యాదులు

1930 – సైబర్ నేరాల టోల్ ఫ్రీ

సైబర్ మిత్ర – సైబర్ అవగాహన సేవఅదునుతో పాటు, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాలపై జాగ్రత్తలు కూడా సి.ఐ బాలమద్దిలేటి వివరించారు.

ప్రతి మహిళా తమ భద్రత కోసం ప్రభుత్వం కల్పించిన చట్టాలు, హక్కులు తెలుసుకోవడం అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు.

# ఈనెల 5న మెగా టీచర్స్-పేరెంట్స్ మీట్



**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్ సమావేశాలను ప్రణాళిక ప్రకారం జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుండి మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్ సన్నాహక ఏర్పాట్లపై అన్ని మండలాల విద్యా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా "మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో, కళాశాలల్లో మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్ సమావేశాలను ప్రణాళిక ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.

# గుట్టకొండ క్షేత్రంలో ఘనంగా కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవం



**రుద్రవరం డిసెంబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం సమీపంలోనినల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని కాశిరెడ్డి నాయన కి, లక్ష్మీనరసింహస్వామికి వేదమంత్రాల నడుమ విశేష అభిషేకాలు నిర్వహించారు. లోకకల్యాణార్థం గణపతి హోమం, సుదర్శన హోమం, గురు హోమం, మరియు నవగ్రహ హోమాలను శాస్త్రోక్తంగా జరిపించి పూర్ణాహుతి సమర్పించారు.కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 11 అడుగుల పుట్టమన్ను శివలింగం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారికి మహా మంగళ హారతి సమర్పించారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుబ్బా చంద్రశేఖర్, నల్లగట్ల సత్యనారాయణ, నల్లగట్ల వెంకటేశ్వర్లు, లింగం రంగనాయకులు, వంకాదారి శ్రీనివాసులు, పసుల వీరయ్య, కేసి నరసింహులు, పెరుమాళ్ళ నరసింహయ్య, నల్లగట్ల లక్ష్మీనారాయణ, నల్లగట్ల సుబ్బ నరసయ్య తదితరులతో పాటు రుద్రవరం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గండిపాలెం జలాశయంలో గల్లంతయిన మృతదేహం లభ్యం...!



**ఉదయగిరి డిసెంబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి మండలం గండిపాలెం జలాశయం లో మృతదేహం నేడు లభ్యమైంది. వివరాలు మేరకు... ఉత్తరప్రదేశ్ కు చెందిన సౌరబ్ అనే యువకుడు గత మూడు రోజుల క్రితం వరికుంటపాడు మండలంలోని గువ్వాడి గ్రామానికి పనుల నిమిత్తం వచ్చి, సరదాగా తన స్నేహితులతో గండిపాలెం జలాశయాన్ని సందర్శించడానికి వెళ్లిన అతను, ఒకసారి గా జలాశయంలో పడి గల్లంతవ్వడం, అందర్నీ కలిసి వేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది,అధికారులు... యువకుడు కోసం ఎంతగానో గాలింపు చర్యలు చేపట్టగా రెండు రోజుల వరకు ఎటువంటి ఫలితం లేకుండా పోయింది.. నేడు గురువారం మృతదేహం లభ్యం కావడంతో పోసుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తదుపరి తమ కుటుంబ సభ్యులకు అప్పగించన నట్లు పోలీసులు తెలిపారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



## డాక్టర్ ముఖేష్

**శిరివెళ్ళ :- డిసెంబర్ 4. ప్రజా జ్యోతి న్యూస్ :** గురువారం నాడు స్థానిక మండల పరిధి లోని గోవిందపల్లి గ్రామంలో ఎంపీ ఎలిమెంటరీ స్కూల్ నందు డాక్టర్ ముకేశ్ సంచార చికిత్స కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల భోజనానంతరము 50 మంది స్కూల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెడ్మాస్టర్ కు స్కూల్ హెల్త్ రికార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల ఎత్తు బరువు రక్తహీనత మరియు ఇతర రుగ్మతలను పరిశీలించి చికిత్స అందించారు. విద్యార్థులు చేతుల పరిశుభ్రత మరియు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. తదనంతరము విద్యార్థుల మెనూ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మరియు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు విద్యార్థులు ఉన్నారు.

# గ్రామీణాభివృద్ధికి నూతన దిశగా డివిజన్ అభివృద్ధి కార్యాలయాలు : కలెక్టర్



**బాపట్ల డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల శీలం వారి పాలెంలో ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాల అమలులో వేగం, పారదర్శకత, మరియు నిరంతర పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా డివిజన్ అభివృద్ధి కార్యాలయాల వ్యవస్థను అమలు చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డివిజన్ కార్యాలయాలను ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించిన కార్యక్రమాన్ని స్థానిక అధికారులతో కలిసి కలెక్టర్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. జిల్లా పరిషత్ 10 పర్సెంట్ సెక్టోరియల్ నిధులతో 15.15 లక్షల వ్యయం చేసి కార్యాలయం, మీటింగ్ హాల్, మరుగుదొడ్లను అభివృద్ధి చేశారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేందుకు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలుకు ఈ కార్యాలయాలు కీలక కేంద్రాలవుతాయని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ సహాయ సంచాలకులు పి. జనార్ధన్ రావు, డివిజన్ అభివృద్ధి అధికారి సిహెచ్. విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, ఎమ్మార్వో సలీమా, ఎంపీడీవో బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కలిగిరి మండలం లోని గ్రామాలల్లో ఆలయాలు, భజన మండపాలు నిర్మాణంకి అవకాశం..



**కలిగిరి డిసెంబర్ 04(ప్రజా జ్యోతి న్యూస్):** లికలిగిరి మండల ప్రజలకు శుభవార్త తెలియజేసిన తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో శ్రీవాణి ట్రస్టు నిధులతో గ్రామాల్లోని ఆలయాలు, భజన మండపాలు,నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని రావులకొల్లు సర్పంచ్ పూసాల వెంగపనాయుడు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ శ్రీ వాణి ట్రస్టు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ,కాలనీ వాసులకు ప్రాధాన్యతని ఇస్తుందని ఆయన అన్నారు.కావున మన కలిగిరి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆలయాలు, భజన మండపాలు, నిర్మాణాలు అవసరమైన వారు ఆయా గ్రామాల్లోని మన తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులను సంప్రదించి వివరాలను సేకరించాలని వెంగపనాయుడు పేర్కొన్నారు. మన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో ఆయా గ్రామాల్లో నిర్మాణాలుచేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# కడపలో వైసీపీకి బిగ్ షాక్!




**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప కొత్త మేయర్ ఎన్నికకు ఈసీ ఆదేశాలు.. ఇటీవల అవినీతి ఆరోపణలతో మేయర్ ను తొలగించిన ప్రభుత్వం. ఈ నెల 7న నోటిఫికేషన్ జారీ చేయనున్న కడప కలెక్టర్.. ఈనెల 11న కడప కొత్త మేయర్ ఎన్నిక. కడప వైసీపీలో చిచ్చురేపుతున్న మేయర్ ఎంపిక.. ఇప్పటికే 3 వర్గాలుగా విడిపోయిన వైసీపీ కార్పొరేటర్లు!

# ఘనంగా నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ , డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు
- సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే
- బీసీ భవన్ కు తరలివచ్చిన టీడీపీ నాయకులు , కార్యకర్తలు
- బీసీ ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- అన్ని రంగాల్లో బీసీ లను ముందజలో ఉంచడటమే కూటమి ధ్యేయం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు చంద్రబాబు
- ఉత్తరాంధ్ర జిల్లాలో మెజారిటీ పార్టీ టీడీపీ : ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు
- నాగవంశీయుల అభివృద్ధికి నూతన అధ్యయనం ప్రారంభమైంది
- బీసీ జాతి ప్రయోజనానికి 900 గజాల స్థలాన్ని కేటాయించిన మహోన్నత నాయకుడు బోండా ఉమా
- బీసీ ల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు
- నాగవంశీయుల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- నాగవంశీయులను బీసీ డి నుండి బీసీ ఏ లో జాబితాలోకి చేర్చాలి
- పొందూరు లో నాగవంశం కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు సహకారం అందించాలి : నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ







**విజయవాడ ,ప్రజాజ్యోతి న్యూస్ :**బీసీ ల అభివృద్దే ద్యేయంగా ఇటీవల కూటమి ప్రభుత్వం నాగవంశం వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ , డైరెక్టర్లను నియమించింది. ఈ మేరకు గురువారం నాడు విజయవాడ గొల్లపూడి మైలురాయి సెంటర్ వద్ద బీసీ సంక్షేమ భవన్ లో నాగవంశం వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ , డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం అంగంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ సెంటర్ ( కృష్ణా ) నియోజకవర్గం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . అధిక సంఖ్యలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు మధ్య చైర్మన్ , డైరెక్టర్లతో ఎమ్మెల్యే బోండా ఉమా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ గా ఎరుబోతు రమణారావు ప్రమాణ స్వీకారం చేయగా అనంతరం డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీ ల అభివృద్ధి , సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. వెనుకబడి ఉన్న బీసీ లను అన్ని రంగాల్లో ముందజలో ఉంచడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టాక బీసీ ల అభివృద్ధికి చైర్మెన్ , డైరెక్టర్ల పదవులను నియమిస్తూ బీసీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలో మెజారిటీ పార్టీ తెలుగుదేశం పార్టీ అని తాను మూడు సార్లు ఎన్నికల్లో పాల్గొన్న సందర్భంలో నాగవంశీయులు తనకు ఎంతగానో సహకారం అందించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం నిర్వహించిన డైరెక్టర్ల సమావేశంలో నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ నాగవంశీయుల అభివృద్ధికి నూతన అధ్యయనం ప్రారంభమైందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్ సవిత బీసీ ల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. 70 సంవత్సరాల్లో ఏ ముఖ్యమంత్రి ,ఎంపీ చేయని విధంగా ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు 900 గజాల బీసీలకు కేటాయించడం అభినందించదగ్గ విషయమ న్నారు. ఈ సందర్భంగా నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్,టిడిపి పొందూరు మండల మహిళా అధ్యక్షురాలు , మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ బీసీ ల పక్షపాతి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతనే బడుగు ,బలహీన వర్గాలకు సముచిత న్యాయం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం తోనే బీసీ లకు పూర్వ వైభవం లభించిందన్నారు. అదేవిధంగా బీసీ డి జాబితాలో ఉన్న నాగవంశ కులాన్ని బీసీ ఏ జాబితాలోకి చేరాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. బీసీ ఏ జాబితాలో చేర్చడం ద్వారా పిల్లలు ఉన్నతంగా విద్యను అభ్యసించేందుకు వారి భవిష్యత్ కు ఉపయోగపడుతుందన్నారు. వీటితో పాటు పొందూరు మండల కేంద్రంలో నాగవంశ కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు సహకారం అందించాలని తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతున్న కడప జిల్లా పోలీస్ శాఖ



**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**
కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలపై అనుమానిత ప్రాంతాలపై స్పెషల్ పార్టీలతో కొనసాగుతున్న దాడుల స్పెషల్ డ్రైవ్, అత్యాధునిక డ్రోన్ కెమెరాల నిఘా...జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు. చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక!గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కడప టూ టౌన్ సి.ఐ జి.సుబ్బారావు ఆధ్వర్యంలో కడప నగరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, జూదం, తదితర అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. గురువారం ఖలీల్ ఖాన్ చెరువు కట్ట, మార్కెట్ యార్డ్, దొరల గొర్రెలు, అల్మాస్ పేట, మాసాపేట, బి.కె.ఎం స్ట్రీట్ బిస్మిల్లా నగర్, గౌస్ నగర్, సాయి పేట, నకాష్, దేవుని కడప చెరువు కట్ట, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో నిరంతరం కడప నగరంలోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని కడప డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపారు.



# ఎన్నో ఏళ్లనాటి కల,వేదవతి నది వంతెనపై నేడు ఎమ్మెల్యే చొరవతో భూమిపూజ.

ఏడాదిన్నర లోపు కన్నేపల్లి నుంచి భూపసముద్రం వరకు తారు రోడ్డు,వంతెన నిర్మాణం పూర్తి చేస్తాం.ఎమ్మెల్యే సురేంద్ర.

30 కోట్లతో వేదవతి నదిపై వంతెన,తారు రోడ్డు.

జగన్మోహన్ రెడ్డి ఇక ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేదు.

అనవసర మాటలు మాట్లాడటం మానుకొని అభివృద్ధికి సహకరించండి.

టెండర్లు పిలవకుండా..ఎన్నికల ముందు హడావిడిగా కొబ్బరికాయ కొట్టారు.

నాడు నేడు పేరుతో పాఠశాల భవనాలు అసంపూర్తిగా వదిలేశారు.

ఆగిపోయిన సచివాలయాన్ని ఏడాదిలోగా పూర్తి చేస్తాం.

బొమ్మగానిపల్లి గ్రామంలో భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకులు.





**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 4 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు బ్రహ్మసముద్రం మండలం కన్నేపల్లి గ్రామ సమీపంలోని వేదవతి నదిపై నిర్మించనున్న వంతెన,తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కోసం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని గారికి గ్రామంలో భారీ స్థాయిలో స్వాగతం పలికారు అనంతరం పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు,టీడీపీ నాయకుల సమక్షంలో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క రోడ్డు కూడా వేయకుండా,కనీసం ఎంపీగా ఉన్న రంగయ్య ఈ గ్రామానికి ఎప్పుడు వచ్చాడో తెలియని పరిస్థితి,ఇక్కడ మంత్రికి బయపడి రాలేదా లేదంటే మీకు ఈ ప్రాంత ప్రజల మీద చిత్త శుద్ధి లేకనా అంటూ ప్రశ్నించారు.నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కన్నేపల్లి నుంచి భూపసముద్రం గ్రామానికి మధ్య ఉన్న వేదవతి నదికి నీళ్లు వచ్చాయి.అంటే రాకపోకలు నిలిచిపోతాయి.ఇది గమనించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేక చొరవతో నేడు అది సాకారం అయింది.కన్నెపల్లి గ్రామం నుంచి భూపసముద్రం వరకు నాబార్డు ద్వారా 30 కోట్ల రూపాయలతో మంజూరైన తారు రోడ్డు,వేదావతి నదిపై వంతెనను ఏడాదిలోపు నిర్మిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.కన్నెపల్లి నుంచి భూపసముద్రం వరకు బ్రిడ్జితో పాటు తారు రోడ్డు నిర్మాణం టెండర్ల కోసం కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో నాకు తెలిసిన ఒక పెద్ద కాంట్రాక్టర్ ను ఒప్పించి వచ్చే ఏడాదిన్నర లోగా బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు.ఇక గత ప్రభుత్వం నాడు..నేడు పేరుతో పాఠశాలల్లో భవనాలను అసంపూర్తిగా వదిలేశారని,నేడు అలాంటి వాటిని దాతల సహకారంతో పూర్తి చేస్తున్నాం.కన్నేపల్లి గ్రామంలో అసంపూర్తిగా నిర్మించిన సచివాలయం భవనాన్ని ఏడాదిలోగా పూర్తిచేస్తాం.జిల్లాలో 39 రోడ్లు మంజూరైతే ఒక్క మన నియోజకవర్గానికే 24 రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి విమానాల్లో తిరిగేందుకే దాదాపు 222 కోట్లు ఖర్చు చేశారు.అంటే అది కేవలం ఆయన కేసుల మాఫీ కోసం ఢిల్లీకి తిరిగినవే అన్నారు. నియోజకవర్గంలో కళ్యాణదుర్గం పట్టణంలో మహర్షి వాల్మీకి సర్కిల్,భక్త కనకదాసు సర్కిల్ అభివృద్ధితో పట్టణం సర్వాంగా సుందరంగా తయారు అవుతుందన్నారు.నియోజకవర్గంలోని 72 పంచాయతీలలోను ఫ్రీజర్ శవపేటికలను,మున్సిపాలిటీలోనూ స్వంత ఖర్చులతో ఏర్పాటు చేస్తామని,వాటితో పాటు ప్రతి మండల కేంద్రానికి ఒకటి ఒక వ్యాన్ కూడా పెడుతున్నామని తెలిపారు. చెలిమేపల్లి గ్రామ సమీపంలో కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తాపడి 10 మందికి గాయాలు అయ్యాయని విషయం తెలుసుకుని విరుపాక్షి రెడ్డికి ఫోన్ చేసి వారిని హాస్పిటల్ కు తరలించగా అందులో ఇద్దరికీ మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించి చికిత్స అందిస్తున్నామని ఇద్దరికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఎల్ఓసి ని మూడు రోజుల్లోగా తెప్పించామని అందులో అనసూయమ్మకు ఆరు లక్షల రూపాయలు మరికరికి నాలుగు లక్షల రూపాయలు వచ్చిందన్నారు.బీటీపీతో పాటు 114 చెరువులకు నీళ్లు ఇచ్చి ప్రజల వద్దకు వెళతామని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ప్రజలకు తెలపడం జరిగింది.

## పట్టణ నగరవనాన్ని సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే అమిలినేని,జనసేన ఇంఛార్జి బాల్యం రాజేష్.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,

అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు

కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభం.






**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 4 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** ఈరోజు కళ్యాణ దుర్గం పట్టణంలోని నగరవనంను అటవీశాఖ అధికారులు,ఆర్డీఓ,మున్సిపల్ కమీషనర్,స్థానిక కూటమి నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గారు,జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ ఉదయాన్నే సందర్శించారు.పార్కులోని హిల్ వ్యూ వరకు వెళ్లి అన్నింటిని పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది.ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లి ట్రేక్కింగ్ చేయాల్సిన పని లేకుండా మన కళ్యాణదుర్గంలోనే ఉండటం మన అదృష్టమని,ట్రేక్కింగ్ చేసే వారి కోసం మట్టి రోడ్డు నేను స్వంతంగా వేయిస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు హామీ ఇచ్చారు.కళ్యాణదుర్గం ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులో అటవీశాఖ వారి ఆధ్వర్యంలో నగరవనం పార్కును అభివృద్ధి చేశామని,ఈ పార్కును త్వరలో మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారి చేతుల మీదుగా ప్రారంభం కానుందని,అది వర్చువల్ గా ప్రారంభిస్తారా లేక ఇక్కడికి నేరుగా వచ్చి ప్రారంభిస్తారా అనేది నిర్ణయించాల్సి ఉందని తెలిపారు.ఈ సందర్భన కార్యక్రమంలో జనసేన టిడిపి నాయకులు,వీరమహిళల,అధికారులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## పార్టీ పటిష్టతను పెంచేందుకు కృషి చేయండి.

టిడిపి నేతలకు ఏఎంసీ చైర్మన్ అరికట్ల పిలుపు..




**మర్రిపాడు డిసెంబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్) :** సీతారాంపురం మండలం చిన్న నాగంపల్లి గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో గురువారం ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు పర్యటించారు ఈ సందర్భంగా జనార్దన్ నాయుడు మాట్లాడుతూ తనను సీతారాంపురం మండలం పరిశీలకులుగా నియమించారని ఆయన తెలిపారు తెలుగుదేశం పార్టీ బలహీనంగా ఉండే గ్రామాలను ఎంపిక చేసుకొని అందరూ సమన్వయంతో పార్టీని బలోపేతం కోసం అందురు కలిసి రావాలని తెలిపారు అనంతరం జనార్ధన్ నాయుడు ఉదయగిరి నియోజకవర్గం సీతారాంపురం మండల పరిధిలోని చిన్ననాగంపల్లి లొ తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు పార్టీ పటిష్టతను పెంచే విధంగా అందరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఆ గ్రామంలో పర్యటించిన జనార్దన్ నాయుడుకు సీతారాంపురం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ రామచంద్ర సీతారాంపురం మండలం ఏపీ సి ఎస్ చైర్మన్ రాజశేఖర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నేలటూరి జాషువా జమ్మలమడుగు ఇజ్రాయిల్ తెలుగు యువత అధ్యక్షులు పి వికాస్ తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శాఖ పురం సురేష్ తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గుమ్మా రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 5న ఆదర్శ పాఠశాలో తల్లిదండ్రుల సమావేశం.





ఆదర్శ పాఠశాల

ప్రిన్సిపల్ ఇస్రాత్ బేగం.

**శిరివెళ్ళ:- డిసెంబర్ 4- ప్రజా జ్యోతి న్యూస్ :** మండల కేంద్రం లోని స్థానిక ఆదర్శ పాఠశాలలో ఈనెల 5వ తేదీన శుక్రవారం మెగా తల్లిదండ్రుల సమావేశం ఉదయం 11.00 గంటలకు ఏర్పాట్లు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఇస్రా బేగం అన్నారు. ఈ సమావేశా నికి ఉపాధ్యాయు లు, విద్యార్థులు, తల్లిదండ్రులు తప్పకుండా హాజరై సమావేశా న్ని విజయవంతం చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ ఇస్రాత్ బేగం కోరారు.

## జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించిన జిల్లా పోలీస్ - సత్కరించిన ఎస్పీ




**బాపట్ల డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** స్విమ్మింగ్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న బాపట్ల జిల్లా కానిస్టేబుల్ పి. నాగ బ్రహ్మరెడ్డిని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ గురువారం ప్రత్యేకంగా అభినందించారు. బ్రాంజ్ మెడల్ సాధించిన సందర్భంగా ఆయనను మెడల్‌తో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. పిజిఆర్ఎస్ విభాగానికి చెందిన 2013 బ్యాచ్ కానిస్టేబుల్ బ్రహ్మరెడ్డి, స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 21వ నేషనల్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ %-% 2025లో 400 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలో 6.44 నిమిషాల్లో పూర్తి చేసి జాతీయ స్థాయి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నారు. గత కొన్నేళ్లుగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన పోటీల్లో పాల్గొని మొత్తం 15 జాతీయ స్థాయి మెడల్స్ సాధించినట్టు ఎస్పీ తెలిపారు. పోలీస్ విధుల్లో ఒత్తిడి ఎక్కువగా ఉండే సందర్భాల్లో క్రీడలు మానసిక ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న సిబ్బందిని పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని చెప్పారు.

## సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.గురువారం గుంతకల్లు పట్టణం శ్రీ. చక్ర అపార్ట్మెంట్ నందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ఆదేశించా రు. ఆయన ఆదేశాల మేరకు గురువారం గుంతకల్లు పట్టణం లో ప్రజా దర్బార్ నిర్వహించ డం జరిగిందని ఏవైనా సమస్య లు ఉంటే తమకు అర్జీ రూపం లో తెలపాలని ఇక్కడే పరిస్కా రం అయ్యే సమస్య ఉంటే పరిష్కరిస్తామని ఇక్కడే లేదంటే దీర్ఘ కాలిక సమస్యలు ఉంటే మీ అర్జీలను కేంద్ర కార్యాలయంకు పంపడం జరుగుతుందని ఆయా శాఖ అధికారులు మీకు కాల్ చేస్తార ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ప్రజా దర్బార్ కు అర్జీదారులు తమ సమస్యలను ఎమ్మెల్యే కి తెలపగ ఆయన త్వరలోనే మీ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ అర్జీదారులు,కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన గుంతకల్ ముస్లిం మైనారిటీ సోదరులు




**గుంతకల్లు డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):** పట్టణానికి చెందిన జుబేదా అనే ముస్లిం మహిళ బతుకు తెరువు కోసం మస్క ట్ దేశానికి వెళ్లడం జరిగింది. అక్కడ అనారోగ్యం మరియు యజమాని చిత్రహింసలు భరించలేక ఒక వీడియో రూ పంలో నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ మరియు స్థానిక ఎమ్మె ల్యే గుమ్మనూరు జయరాం ఎలాగైనా తనను రక్షించి తన స్వగృహానికి చేర్చాలని ఒక వీడియో రూపంలో సోషల్ మీడియా ద్వారా తెలియజే యడం జరిగింది.స్పందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవ తో తిరుగు ప్రయాణం కోసం రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతా యని అధికారులు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా సేవా దృక్పథంతో సహకారం అంది స్తూ గురువారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా జుబేదా అక్క అయిన షబానా కి స్థానిక ఈద్గా ఫంక్షన్ హాల్ కమిటీ సభ్యులు ముందు కొచ్చి 50 వేల రూపాయలు విరాళాం అందించడం జరిగిం ది.విరాళం అందించిన ఈద్గా ఫంక్షన్ హాల్ కమిటీ సభ్యులు ఈద్గా షాదీ ఖానా కమిటీ అధ్యక్షులు ఫ్రూట్ మస్తాన్, సెక్రటరీ షంశుద్దీన్,ఉపాధ్య క్షులు ఫజాలు,మెకానిక్ మస్తాన్, ట్రెజరర్ రంజాన్, మెంబెర్స్ బిల్వ మస్తాన్, ఇలియాజ్, అల్లాబకాష్, సాధాక్, ఫరూక్, ఆటో ఖాజా,
ఫజులు, శామీర్ పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీలో రోడ్లు భవనాల శాఖా మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి పాత్ర పోషించి మాట్లాడిన చాగలమర్రి యువకుడు.


వడ్ల తేజ నరసింహా ఆచారి.





**చాగలమర్రి , డిసెంబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ ) :** విజయవాడలో రీసెంట్ గా మాక్ అసెంబ్లీలో దుమ్ము దులిపిన కమలాపురం నియోజకవరం నుంచి సెలెక్ట్ అయ్యాడు.రోడ్లు భావనాల శాఖా మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి పాత్ర పోషిస్తూ మాట్లాడిన వడ్ల తేజ నరసింహా ఆచారి.నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామం కి.శే వడ్ల నరసింహా ఆచారి సతీమణి లక్ష్మి దేవి , అక్క ప్రవీణ ఆచారి కుటుంబ సభ్యుల తమ్ముడు వడ్ల తేజ నరసింహా ఆచారి.ఈ మాక్ అసెంబ్లి ఆరోజు జరుగుతుండగా ఇంట్లో టీవీలో చూస్తూ తల్లి , తండ్రి తో కుటుంబసభ్యులు సంతోషపడిన ఘటన చాగలమర్రిలో చోటు చేసుకుంది.తన కుమారుడు మాక్ అసెంబ్లి లో ప్రసంగాన్ని చూసిన తల్లి ఆనందబాష్పాలతో కన్నీరుమున్నీరయ్యారు.తన తల్లి మాట్లాడుతూ ఇంత చక్కటి అవకాశం ఇచ్చిన పాఠశాల యాజమాన్యానికి , రాష్ట్ర ముఖ్యమంత్రి , విద్యాశాఖామంత్రి నారా లోకేష్ , డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కల్యాణ్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మంచినీటి పైప్లైన్ లీకేజీ మరమ్మత్తులను చేయించిన 14వ వార్డు టిడిపి ఇన్చార్జి పద్మావతి



**గుంతకల్లు డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు పట్టణం ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ఆదేశాలు మేరకు గుంతకల్లు పట్టణంలో ని 14 వార్డు సచివాలయం పరిదిలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం దగ్గర మెయిన్ పైప్ లైన్ వాల్ లేకేజ్ అవడం తో మునిసిపల్ ఏఈ హరికృష్ణ వారి సిబ్బంది తో మరమత్తు పనులను14 వార్డు టిడిపి ఇంచార్జ్ ఎన్.పద్మావతి చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 14 వార్డు ప్రధాన కార్యదర్శి జి.ఆర్. చిన్న ఎల్లప్ప, తాటాకుల క్రిష్ణ,వాల్మీకి లక్ష్మి నారాయణ పాల్గొన్నడం జరిగింది.

## ఘనంగా నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ ప్రమాణ స్వీకార మహోత్సవం





– అధిక సంఖ్యలో పాల్గొన్న మండల నేతలు


**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**ఇటీవల కూటమి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు మేరకు నాగవంశ సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన టిడిపి పొందూరు మండల మహిళా అధ్యక్షురాలు , మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం విజయవాడ గొల్లపూడి మైలు రాయి సెంటర్ వద్ద బీసీ సంక్షేమ భవనం వద్ద వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమానికి పొందూరు మండల టిడిపి అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , ఏ .ఎం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక , పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ , అనకాపల్లి గోపి ,లాయర్ అనకాపల్లి రంగారావు ,మొకర సత్యన్నారా యణ, దండా రవి , దండా వెంకట లక్ష్మీ ,ఎరుబోతు భాస్కర రావు , పాత్రికేయులు రాయిపిల్లి రాంబాబు ,కోరుకొండ భాస్కర రావు , అనకాపల్లి లోకేష్ ( చిన్న ) ,పైడి అరుణ తదితరులు పాల్గొని విజయలక్ష్మి ,శ్రీనివాస రావు దంపతులకు మెమెంటో అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు .

## గోకర్ణపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 16-11 లో ఆక్రమణలు తొలగింపు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 16 - 11 లో గూర్జ పూరంబోకులో ఆక్రమణలను గురువారం నాడు అధికారులు తొలగించారు.పోలీసుల సమక్షంలో తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల సిబ్బందితో జేసీబీ సహాయంతో ఆక్రమణలు తొలగించారు. ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని ఎమ్మార్వో వెంకటేష్ తెలిపారు. ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నేడు జి. కొండూరులో విద్యుత్ అంతరాయం..!!!




**జి.కొండూరు:( డిసెంబర్ 04, ప్రజా జ్యోతి** ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు): మండల కేంద్రమైన జి.కొండూరులో.. నేడు ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు లైన్స్ మెయింటెనెన్స్ కలదని, కావున ఈ సమయంలో జి.కొండూరు గ్రామంలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని జి.కొండూరు సబ్ స్టేషన్ ఏఈ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.

# ప్రజలకు మరింత చేరువయ్యేలా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో పంచాయతీరాజ్ వ్యవస్థ



**గుంతకల్లు డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 77 (డిడిఓ) డివిజి నల్ అభివృద్ధి కార్యాలయా లను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హ వర్చువల్ గా గురువారం ప్రారంభించారు. అందులో భాగంగా గుంతకల్లు పట్టణంలో కూడా స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా (డిడిఓ) కార్యాలయం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి అతిధులుగా కూటమి నాయకులైన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ మరియు ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, జనసేన పార్టీ గుంతకల్లు నియోజక వర్గం సమన్వయకర్త వాస్తగిరి మణికంఠ, వివిధ శాఖల అధికారులు,ఎన్డీఏ కూటమి నాయ కులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాలో 77 డిడిఓ కార్యాలయాలు వర్చువల్ గా ప్రారంభించిన అనంతరం కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రసంగం యొక్క ముఖ్య అంశాలు.డీడీఓ కార్యాలయాల ద్వారా సంక్షేమ,అభివృద్ధి సమన్వ యం ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న అధికారులకు పదోన్నతులు,సులభంగా,సత్వరంగా ప్రజ లకు సేవలందించేలా ఏర్పాటు నూతన సంస్కరణలతో సరి కొత్తగా బాధ్యతలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర పంచాయతీలకు సహాయ సహకారాలు అందుతున్నాయి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సార ధ్యంలో నిధులను సక్రమంగా వినియోగించే బాధ్యత తీసు కున్నామన్నారు.రాష్ట్రంలో 70 శాతం గ్రామాలే ఉన్నాయి. గ్రామీణ ప్రజానీకానికి పాలనా పరంగా సులభంగా,సత్వరంగా సేవ లందించాలనేది ప్రధా నం.ప్రభుత్వం అందించే సంక్షే మంతో పాటు,అభివృద్ధిని గ్రామీణ ప్రజలకు పారదర్శకం గా అందించడానికి డివిజనల్ డెవలప్మెంట్ (డీడీఓ) కార్యాల యాలు వారధిలా పని చేస్తా య'ని ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ చెప్పారు. పాలనను సుల భతరం చేసేలా,క్షేత్రస్థాయిలో వేగంగా కార్యకలాపాలు నిర్వహించేలా ఈ కార్యాల యాలు పని చేస్తాయన్నారు. రాష్ట్రంలో 77 డీడీఓ కార్యాలయాలను ప్రారంభించ డం శుభ సంకేతమని తెలిపారు.

# పోలీసులకు ఒక న్యాయం సామాన్య ప్రజలకు ఒక న్యాయమా



### ప్రజా ఉద్యమ నేత సాకే గోవింద్"'

### గౌరవనీయులైన పామిడి పోలీసు వారికి చిన్న విన్నపం...

అనంతపురం జిల్లా పామిడి మండలం గజరాంపల్లి గ్రామానికి చెందిన నల్లబోతుల కృష్ణంరాజు మరియు రమావత్ గోవింద నాయక్ పుట్టపర్తి ఎస్పీ ఆఫీసులో ఏ ఆర్ కానిస్టేబుల్ గా వర్క్ చేస్తున్నారు కొన్ని సంవత్సరాల కిందట ఇద్దరూ కలిసి బిజినెస్ స్టార్ట్ చేసి నష్టపోయారు నష్టంలో సగభాగం కాకోకుండా విషపూరితమైన భయ ప్రాంతాలకు గురిచేసి రౌడీలతో బెదిరించి పెట్రోల్ బంకు లైసెన్సు మరియు టు వీలర్ ఒక ఎకరా 50 సెంట్లు స్థలము 7 లక్షల వరకు అప్పుగా ఇచ్చి పార్ట్నర్ గా ఉంటానని చెప్పి లాభాల్ని అర్థిస్తూ ఫోన్ పే ద్వారా నాలుగు లక్షల రూపాయలు వేయడం జరిగింది మరియు కొంత అమౌంటు బై కాష్ ఇవ్వడం జరిగింది ఏమి ఇవ్వలేదని చెప్పి ఒక పోలీసు అని నన్ను చాలా వరకు రౌడీలతో బెదిరించి నా భూమి కొంటానని చెప్పి డబ్బులు తీసుకుని వచ్చి రిజిస్టర్ ఆఫీస్ దగ్గర మాయమాటలు చెప్పి రిజిస్టర్ చేసుకుని డబ్బులు ఇవ్వకుండా వెళ్ళిపోయాడు ఈ యొక్క సమస్యని గత కొన్ని రోజులుగా జిల్లాలో ఉన్నటువంటి డిఐజి ఆఫీస్ ఎస్పీ ఆఫీస్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్ తిరగని రోజంటూ లేదు ఎన్నిసార్లు అర్జీ ఇచ్చినా పోలీసుల న్యాయం చేయలేదు పోలీసులు తప్పు చేస్తే వాళ్లకు స్టేషన్లో కేసులు ఉండవా సామాన్య ప్రజలు తప్పులు చేస్తే కేసులు ఉంటాయి దీనిపైన సమగ్ర విచారణ చేసి ఆ యొక్క పోలీసు బాధ్యతలు నుంచి తప్పించి ఎంక్వయిరీ చేయాల్సిందిగా మరియు కేసు నమోదు చేయవలసిందిగా మేము ప్రజా ఉద్యమాల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరుగుతుంది కేసు కట్టని యెడల పామిడి అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ గారికి వినతి పత్రం మరియు రాస్తారోక నిర్వహించడం జరుగుతుంది ప్రజా ఉద్యమ అభినందనలతో మీ సాకే గోవింద్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ గుంటకల్ డివిజన్ అనంతపురం

## సమానత్వం ఇంటి నుంచే మొదలు పెట్టాలి

బాలికల విద్యే కుటుంబ బలం – పిల్లలకు సమానత్వ పాఠాలు

జెండర్ అవగాహన శిక్షణలో – ఎస్సై పెద్ద ఓబన్న



**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** వల్లూరు మండల పరిధిలోని వల్లూరులో సమాఖ్యలో సమైక్యవాళ్లు నిర్వహించిన జెండర్ సోషల్ యాక్షన్ కమిటీ సభ్యుల రెండు రోజుల శిక్షణా కార్యక్రమం రెండో రోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న. లింగ సమానత్వం ప్రాముఖ్యత, మహిళల భద్రత, పిల్లల అవగాహన, కుటుంబ, సామాజిక బాధ్యతలపై వివరించారు. శిక్షణలో అంగన్వాడీ సూపర్వైజర్లు, సీసీలు, సంఘ సభ్యులు, మండల ఏపీఎం యామిని పూర్ణిమ లతో కలిసి ఎస్సై పెద్ద ఓబన్న మాట్లాడుతూ...లింగ సమానత్వం అంటే అమ్మాయికి, అబ్బాయికి విలువలో తేడా లేకుండా చూడటం, ఇది ఉపదేశం కాదు, ప్రతి కుటుంబం పాటించాల్సిన ముఖ్యమైన విధి, సమాజం సురక్షితం కావాలంటే మొదట ఇంట్లోనే సమానత్వం అమలుకావాలన్నారు.చిన్నప్పటి నుంచే పిల్లలకు జెండర్ విలువలు నేర్పాలని, అమ్మాయి, అబ్బాయి రెండింటినీ సమానంగా చూడాలని కుటుంబాలకు సూచించారు. మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న హెల్ప్లైన్ నంబర్లను కూడా వివరించారు. ప్రతి మహిళ, ప్రతి యువతి, ప్రతి అమ్మా, నాన్న తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన నంబర్లు ఇవి అని, 112 అత్యవసర సేవలు,,1091 మహిళల హెల్ప్లైన్,,1098 చిన్నారుల హెల్ప్లైన్,,సమస్య వచ్చినప్పుడు సంకోచం వద్దు, వెంటనే కాల్ చేయండి పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. చదువు ఒక అమ్మాయి జీవితాన్ని మాత్రమే మార్చదు, ఒక కుటుంబాన్ని ముందుకు నడిపిస్తుందని చదువుకున్న అమ్మాయి ఆత్మవిశ్వాసం కలిగి ఉంటే సమాజం మొత్తం లాభపడుతుందన్నారు. విద్యతోనే ఆర్థిక, సామాజిక అసమానతలు దూరం అవుతాయిని దీనిపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సమాజంలో మహిళలపై హింస, వేధింపులు, చిన్న చూపు వంటి ప్రవర్తనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని, ఏ రూపంలోనైనా హింస జరిగితే దాన్ని తేలికగా తీసుకోవద్దు, చూసినవారు కూడా స్పందించాలి, సమాజం భయంలేని వాతావరణం పొందాలి అంటే మహిళా భద్రతపై ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. జెండర్ ఈక్వాలిటీ అనేది కేవలం మహిళల సమస్య కాదు, సమాజం మొత్తం ముందుకు సాగాల్సిన దారి. ఒక అమ్మాయికి చదువు, భద్రత, అవకాశాలు ఇస్తే ఒక తరం మారుతుంది, ప్రతి ఇంటిలో తల్లిదండ్రుల ఆలోచన మారితే సమాజం స్వయంగా మారుతుంది. అదేవిధంగా మహిళలు ఆర్థికంగా బలపడాలి, నిర్ణయాల్లో భాగస్వామ్యం కలిగి ఉండాలి, పిల్లలకు చిన్నప్పటి నుంచే సమానత్వాన్ని నేర్పించాలని ఇది మనందరి బాధ్యత అన్నారు. అనంతరం ఏపిఎం యామిని పూర్ణిమ మాట్లాడుతూ లింగ సమానత్వం అంశంపై విస్తృతంగా చర్చించి అవగాహన పెంపొందించారు. శిక్షణ ముగింపు సందర్భంగా అందరూ కలిసి మహిళా భద్రత, బాలల రక్షణ, సమాన హక్కుల కోసం గ్రామ స్థాయిలో మరింతగా పనిచేయాలని నిర్ణయించారు.

## కొంచాడ గ్రామంలో ఒక్క రోజులోనే మరో సంఘటన

– కుక్కల దాడిలో 5 మేక పిల్లలు మృతి

– ఏడు మేకలు తీవ్ర గాయాలు

– ఆందోళన చెందుతున్న గొర్రెలు ,మేకల పంపకందారులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం కొంచాడ గ్రామంలో మంగళవారం జరిగిన కుక్కల గుంపు దారిలో 40 గొర్రె పిల్లలు మృతి చెందిన విషయం మరువకముందే ఒక్క రోజు వ్యవధిలోనే మరలా గురువారం అదే గ్రామంలో మరోచోట కుక్కల గుంపు దాడి చేయడంతో ఐదు మేకలు పిల్లలు మృతి చెందగా , ఏడు మేకా పిల్లలు తీవ్రంగా గాయపడ్డాయి. గ్రామానికి చెందిన పల్ల సింహాచలంకు చెందిన పశువుల శాలలో ఎవరూ లేని సమయంలో ఒక్కసారిగా మేక పిల్లలు పై కుక్కలు తీవ్రంగా దాడి చేశాయి. దీంతో క్షణాల వ్యవధిలోనే మేకలు మృతి చెందాయి. దీంతో ఆయా పెంపకం దారులు చనిపోయి ఉన్న మేకపిల్లల్ని చూసి అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలిసిన పశువర్ధన శాఖ ఏ.డి రఘునాథ్ , పశువైద్య అధికారులు హేమంత్ ఘటనా స్థలానికి చేరుకుని గాయ పడిన మేక పిల్లలకు చికిత్స అందజేశారు. దీనిపై తహసీల్దారా వెంకటేష్ రామానుజుల అధికారులకు సమాచారం అందజేశారు . రెండు రోజులుగా కుక్కల దాడితో గొర్రెలు ,మేకలు మృతి చెందడంతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి రక్షణ కల్పించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా గొర్రెల సంఘం ప్రెసిడెంట్ కుజ్జు తాతయ్య , రాష్ట్ర బీసీ యాదవ సంక్షేమ సంఘం సభ్యులు నాగళ్ల మురళీ , మాజీ సర్పంచ్ ముగడ తవిటి నాయుడు బాధితులను పరామర్శించారు.

# అరుదైన మూర్ఛ వ్యాధి సర్జరీ రెండు సంవత్సరాల బాలుడికి విజయవంతం




**కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి న్యూస్ )** హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ 2 సంవత్సరాల బాలుడు మాస్టర్. అభినవ్ రెడ్డికి విజయవంతంగా చికిత్స అందించింది. అతను ఎడమ అక్సిపిటల్ లోటార్ డిస్ప్లేసియా కారణంగా డ్రగ్-ఫ్రాక్టరీ పోకల్ మూర్ఛతో బాధపడుతున్నాడు - పిల్లలలో ఎపిలెప్టిక్ ఎన్సెఫలోపతికి ఇది అరుదైన మరియు తీవ్రమైన కారణం. ఆ పిల్లవాడు 18 నెల ల వయస్సు నుండి రోజు వారి మూర్ఛ సమస్యను ఎదుర్కొంటున్నాడు. ఇది అతని అభివృద్ధి మరియు జీవన నాణ్యతను గణనీయంగా ప్రభావితం చేస్తుందిసీనియర్ కన్సల్టెంట్ న్యూరాల జిస్ట్ % ఎపిలెప్టాల జిస్ట్ డాక్టర్ సాగరి గుల్లపల్లి నేతృత్వంలో కన్సల్టెంట్ పీడియాట్రిసియన్ % నియోనాటాలజిస్ట్ డాక్టర్ రవీందర్ గౌడ్ జంగంపల్లి మరియు సీనియర్ కన్సల్టెంట్ న్యూరో % స్పైన్ సర్జన్ డాక్టర్ బాల రాజ శేఖర్ చంద్ర వంటి మల్టీడిసిప్లినరీ బృందం మద్దతుతో, జరిగిందిఈ కేసు గురించి డాక్టర్ సాగర్ గుల్లపల్లి మాట్లాడుతూ, చాలా చిన్న పిల్లలలో డ్రగ్-రెసిస్టెంట్ మూర్ఛ మెదడు అభివృద్ధి మరియు రోజువారీ పనితీరును తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అభినవ్ విషయంలో, సకాలంలో రోగ నిర్ధారణ మరియు ఆధునాతన న్యూరో-సర్జికల్ జోక్యం చాలా కీలకమైనవి. పోస్టీరియర్ క్వాడ్రాంటిక్ డిస్కనెక్షన్ అనేది చాలా ప్రత్యేకమైన ప్రక్రియ, మరియు ఆ బాలుడు ఇప్పుడు మూర్ఛ సమస్య లేకుండా మరియు మెరుగైన నాడీ అభివృద్ధి మార్గంలో ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము.ముందస్తుగా గుర్తించి అందించే చికిత్స నిజంగా జీవితాలను మారుస్తుంది.అని అన్నారు.యశోద హాస్పిటల్స్ అదునాతన న్యూరాలజీ మరియు పీడియాట్రిక్ న్యూరో సర్జరీలో అగ్రగామిగా కొనసాగుతోంది, సంక్లిష్ట మెదడు పరిస్థితులకు బహుళ విభాగ విధానంతో అత్యాధునిక చికిత్సలను అందిస్తోంది.

# గ్రామీణ పరిపాలన మరింత బలోపేతం చేయాలి







## :ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య..!

**నందిగామ:( డిసెంబర్ 04, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** నందిగామ నియోజకవర్గం ఐతవరం గ్రామంలో నూతన (డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయం) కార్యాలయాన్ని కలెక్టర్ లక్ష్మీశ తో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... దేశ ప్రగతికి పల్లెలే పట్టుకొమ్మలని గాంధీ మాటలు ఆదర్శంగా తీసుకుని, అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ,గ్రామీణ పరిపాలన మరింత బలోపేతం చేయడానికి ప్రజలకు సత్వర సేవలు అందించడానికి ఈ కార్యాలయాలను ఏర్పాటు చేశారని,దీనికి ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఉన్న క్లస్టర్ విధానాన్ని రద్దు చేయడం ద్వారా గ్రామ పంచాయతీలకి స్వయం ప్రతిపత్తి కల్పించడం ద్వారా మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందించడమే కాకుండా వేగంగా పనిచేయడానికి ఈ కార్యాలయాలు దోహదపడతాయని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ో కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వర్షం గల గల,రైతన్న విల విల

## దువ్వూరు లో వర్షపాతం నమోదు 6.2 మి.మీ



**దువ్వూరు, డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి )** మండలంలో కొద్దిరోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల పుణ్యమాని వరి పంటకు నష్టం వాటిల్లింది. పలు గ్రామాల్లో పొలాల్లో వరి పంటలు నేలకు ఒరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో వరి పంట రైతులు దిగులు చెందుతున్నారు. పంట చేతికందే సమయంలో వర్షాలు కురుస్తుండడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. వరి కోతలు కోసిన రైతులు ధాన్యం రోడ్లపై, పంట చేనులో ఆరబెడుతున్నారు. వేలాది రూపాయలు ఖర్చు పెట్టి సాగుచేసిన పంట కళ్ల ముందే పాడవుతుండంతో లబోదిబోమంటున్నారు. కొన్నిచోట్ల పంటకు తెగుళ్లు కూడా ఆశించడంతో నాణ్యత తగ్గిపోతోంది. ప్రభుత్వ తమని ఆదుకొని గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# డి డి ఓ కార్యాలం ప్రారంభోత్సవం



**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణంలో గురువారం అభివృద్ధి దిశగా కీలకమైన అడుగు పడింది. డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం ముందుకు సాగుతుందని,గ్రామాలలో మౌలిక వసతులు, వ్యవసాయాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వేగం తీసుకురావడంలో ఈ కార్యాలయం కీలకంగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ఎస్ ఎస్ డి సి చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి, కేడీసీ చైర్మన్ చంద్రాపల్లె నాగేశ్వరరావు యాదవ్, ఆర్డిఓ నరసింహులు, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ పర్యటన.



**సీతారామపురం డిసెంబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్) :** రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సీతారామపురం మండలంలో గురువారం ఆత్మకూరు ఏఎంసి చైర్మన్ జనార్దన్ నాయుడు పర్యటించారు. గత ఎలక్షన్లో మండలంలోని కొన్ని పోలింగ్ కేంద్రాలలో ముఖ్యంగా చిన్ననాగంపల్లి బూత్ లో టిడిపి పార్టీకి ఓటు నమోదు శాతం తక్కువగా నమోదు కావటం గురించి ఆ ప్రాంత రాజకీయ , ఆర్థిక, సామాజిక పరిస్థితులను మండల నాయకులు, గ్రామ నాయకులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కేంద్రంలోని కార్యాలయంలో ఆయనని పలువురు సీనియర్ నాయకులు సాధారణంగా ఆహ్వానించి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఆదేశాల మేరకు ఈ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రానున్న ఎలక్షన్లో ఓటింగ్ శాతం పెరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులను, టీడీపీ రాష్ట్ర కమిటీకి, సీఎం నారా చంద్రబాబు నాయుడు కి వివరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరంరెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్, నెమళ్లదిన్నె సర్పంచ్ తోకల రామచంద్ర,మండల తెలుగు యువత అధ్యక్షులు పసుపులేటి వికాస్ బాబు, సీనియర్ నాయకులు నేలటూరు జాషువా, ఇజ్రాయిల్, దాసరి తిరుపాలు, చిన్నానాగంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రమణయ్య, పలువురు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కన్వీనర్ చింతల శ్రీనివాసులు ను కలిసిన యువ నాయకులు సున్నపు రంగస్వామి...!



**సీతారామపురం డిసెంబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్) :** సీతారామపురం మండలం టీడీపీ మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులు ను వైజాగ్ లోని తన నివాసంలో గోనువారిపల్లి గ్రామ యువ నాయకులు సున్నపు రంగస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కన్వీనర్ దంపతులను పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ... సీతారామపురం ప్రాంత ప్రజలకు కన్వీనర్ చింతల శ్రీనివాసులు చేస్తున్న అభివృద్ధి పనులు,మేలులు వర్ణనాతీతమన్నారు .ప్రజల పట్ల ఆయనకున్న మక్కువ ,ప్రేమ, ఆప్యాయత ప్రజలతో పలకరించే తీరు చూస్తే అర్థం అవుతుందన్నారు. అహర్నిశలు ప్రజలలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు. రానున్న రోజులలో కూడా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారధ్యంలో, చింతల శ్రీనివాసులు నాయకత్వంలో సీతారాంపురం మండలం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో అడుగులు వేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# 'స్క్రబ్ టైఫాస్ ఫీవర్' ను అరికట్టేందుకు వైద్య శాఖాధికారులకు పలు సూచనలు చేసిన కడప జిల్లా కలెక్టర్



**డిసెంబర్ 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల వ్యాప్తి చెందుతున్న "స్క్రబ్ టైఫస్ ఫీవర్"ను అరికట్టేందుకు వైద్యాధికారులు అవసరమైన ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, సీజనల్ వ్యాధులు, ఆరోగ్య శాఖ యొక్క ప్రాధాన్యత అంశాలు, వరి సేకరణ, ఎరువుల సరఫరా తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రధానంగా సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టే చర్యలపై దృష్టి సారించాలన్నారు.అనంతరం "స్క్రబ్ టైఫస్ ఫీవర్" వ్యాప్తి నియంత్రణ కోసం వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన గోడ పత్రాలను జిల్లా కలెక్టర్ వైద్యాధికారులతో కలిసి ఆవిష్కరించారు.

# తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో.. పచ్చదనం -పరిశుభ్రత...!!!



**తిరువూరు:( డిసెంబర్ 04, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** యన్ టి ఆర్ జిల్లా తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,అంతే కాకుండా ఆయన మండల విద్యాశాఖ అధికారి అయితేనేం ఆయనకి ఓ ఆలోచన వచ్చింది వచ్చిన వెంటనే కార్యాచరణ ప్రణాళిక ప్రారంభించారు. పాఠశాల విద్యార్థుల కు పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛంద సేవా దృక్పథం పెంపొందించాలని తోటి సహచర ఉపాధ్యాయనీ, ఉపాధ్యా యుల ను చైతన్య పరిచి పాఠశాల ప్రాంగణంలో ఉన్న చిత్తు కాగితాల ను చెత్తా చదారాన్ని పాఠశాల ఛైర్మన్ తో కలసి తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ది 5-12-2025 న జరిగే మెగా పిటిఎం సందర్భంగా పాఠశాల ఆవరణాన్ని సుందరంగా తీర్చి దిద్దిన ప్రధానోపాధ్యాయులు ఎ. శ్యామసుందర్రావు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్. శ్రీ వెంపాటి అబ్రహం,మణిరత్నం మరియు. పాఠశాల ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# అరుదైన శస్త్ర గుండె చికిత్స విజయవంతం చేసిన యశోద హాస్పిటల్ వైద్యులు.



**కర్నూలు ప్రతినిధి డిసెంబరు 04 ( ప్రజా జ్యోతి న్యూస్ ) :** కర్నూలు కు చెందిన 60 సంవత్సరాల కుమ్మరి మద్దిలేటి అనేవ్యక్తి కి హృదయ ధమని పూర్తిగా ముసుకొని పోయింది. మూసిక పోయిన హృదయ ధమనిని (సీటీఓ) ను విజయ వంతంగా తెరిచే క్లిష్టమైన శస్త్రచికిత్స ను యశోద హాస్పిటల్ సోమాజిగూడ డాక్టర్. ఏ. గురు ప్రకాష్ ఆధ్వర్యంలో విజయవంతంగా చేశారు. సాధారణ పద్ధతిలో ధమని ముందు భాగం నుంచి బెలూన్, స్టెంట్ వేయడం సాధ్యం కాకపోవడంతో రిట్రోగ్రేట్ టెక్నిక్ ను ఉపయోగించి ఆపరేషన్ విజయవంతం చేశామని డాబు.గురు ప్రకాష్ తెలిపారు. ఇందులో గుండె యెక్క మరో వైపు ఉన్న చిన్న చిన్న రక్తకనాళాల ద్వారా అతి సూక్ష్మమైన వైర్లు పంపి అడ్డుకట్టల వెనుక బాగాన్ని చేరుకొని అడ్డాన్ని తొలగించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితి అయినప్పటికీ పూర్తిగా శస్త్రచికిత్స అవసరం లేకుండా రక్తప్రసరణను తిరిగి సాధించడం జరిగిందని డాక్టర్ వివరించారు.

# తుమ్మలకుంట గ్రామస్థుల ఆద్వర్యంలో వాల్మీకి సంఘం యువత రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జునకు ఘన సన్మానం







**చిలమత్తూరు డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి) :** వాల్మీకి సంఘం యువత రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జునను మండల కేంద్ర పరిధిలోని తుమ్మలకుంట గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, సంఘ ప్రతినిధులు మల్లికార్జునకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో వాల్మీకి యువత అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అధిమూర్తి, మంజు, సురేంద్ర రెడ్డి, గంగాధర్, రవి, ప్రకాష్, ప్రసాద్, శివ, వినోద్, చరణ్, ఆనంద్, నరసింహమూర్తి, పవన్ కళ్యాణ్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం అందక ఓ రోగి మృతి చెందిన సంఘటనపై విచారణ....!




**సీతారామపురం డిసెంబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్) :** సీతారామపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందక గత నెలలో ఓ రోగి మృతి చెందిన సంఘటనపై జిల్లా లేప్రసీ ఎయిడ్స్ అండ్ టీబి ఆఫీసర్ డాక్టర్ షేక్ ఖాదర్ వలీ ఆధ్వర్యంలో గురువారం విచారణ చేపట్టారు. జరిగిన సంఘటనపై విచారణ చేస్తున్నామని,రోగి మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఇక్కడ పనిచేస్తున్న వైద్య సిబ్బంది అందరినీ ప్రత్యేకంగా విచారించి ఆ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయని ఈ ఒక్కటి మాత్రం వెలుగులోకి వచ్చిందని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్ని విచారణలు జరిగినా ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలంటే అది తీరని కలే అని కొందరు వాపోతున్నారు.అదికారులు మారినంత మాత్రాన ఆస్పత్రిలో చికిత్స కి అవసరమైన వైద్య సిబ్బంది, పరిసరాలు అందుబాటులో లేకుంటే ఏమి ప్రయోజనం అని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేద మధ్యతరగతి ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడం ప్రభుత్వాల బాధ్యత అని కొందరు గుర్తు చేస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం పై దృష్టి పెట్టె పరిస్థితులు లేకుండా పోతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. మారుమూల ప్రాంతమైన వైద్యశాల మారుమూల ప్రాంతంలోని ఆరోగ్య కేంద్రాలపై ఉన్నతాధికారులు జిల్లా అధికారులు , నాయకులు ప్రత్యేక దృష్టి నిలిపి అభివృద్ధి చేయాలని ప్రజలకు మెరుగైన వైద్యం అందాలని ప్రజలు కోరుతున్నారు.

# పౌర సేవల పర్యవేక్షణ కొరకు డిడిఓ కార్యాయాలు ప్రారంభం...!



**సీతారామపురం డిసెంబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్) :** రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డివిజనల్ డెవలప్మెంట్ ..కార్యాలయాల ప్రారంభత్సవం లో భాగంగా గురువారం సీతారామపురం మండల కేంద్రంలోని ఆర్ఎస్కే భవనంలో డిడిఓ కార్యాలయాన్ని ఇన్చార్జి ఎంపిడిఓ ఎం. చంద్రశేఖర్ ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకుల తో కలిసి ప్రారంభించారు. డిడిఓ కార్యాలయాల ప్రారంభత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని తిలకించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ...అన్ని శాఖల అధికారుల సమన్వయం పెరగడం కోసం డిడిఓ కార్యాలయం ఉపయోగపడుతుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో అభివృద్ధితో కూడిన మార్పుల కోసం డిడిఓ ద్వారా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్ రావు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, మండల టిడిపి యూత్ అధ్యక్షుడు పసుపులేటి వికాస్ బాబు (విక్కీ), సీనియర్ నాయకులు నేలటూరి జాషువా, ఇజ్రాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.. ఉచిత వివాహ పరిచయ వేదిక..!


ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం


ఆహ్వానం

:: ఉచిత వివాహ పరిచయ వేదిక ::

**విజయవాడ:( డిసెంబర్ 04, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**నాయి బ్రాహ్మణ సంఘీయులందరికీ నమస్కారం, సంఘీయుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నామని,తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలతోపాటు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో నివసించే సంఘీయులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరుతున్నామని, వివాహం కావలసిన మీ బిడ్డలతో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రార్ధిస్తున్నామని,అధ్యక్షలు మల్కాపురం కనకారావు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# దువ్వూరు మండలంలో వైసీపీ గ్రామ కమిటీల నియామకం ప్రారంభం


-మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి



**దువ్వూరు, డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి )** మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు దువ్వూరు మండలంలో వైసీపీ గ్రామ పంచాయతీ కమిటీల నియామక కార్యక్రమం ప్రారంభించినట్లు దువ్వూరు మండల వైసిపి కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో గ్రామ కమిటీల పై వైసిపి నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో కమిటీల నియామకం కీలకమని,పార్టీ శక్తిని గ్రామ పంచాయతీల దాకా విస్తరించేందుకు ఈ కార్యక్రమం మరింత దోహదపడుతుందని తెలిపారు. ఈనెల 18వ తేదీ లోపల మండలంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, నారుపల్లె విజయభాస్కర్ రెడ్డి, బొమ్ము ఓబులరెడ్డి, అమ్మిరెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి , ఇరగరెడ్డి రమణారెడ్డి, వెంకటాపురం హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం గాడి తప్పుతోంది

- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఉద్యోగులు
- మండలాలకు పరిమితమైన వీఆర్వోలు
- పర్యవేక్షించని ఉన్నతాధికారులు
- అనేక ఇబ్బందుల్లో ప్రజలు
- గ్రామ సభ సాక్షిగా పైసా ఇవ్వనిదే పనులు జరగవు




**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 05 ప్రజాజ్యోతి :** నలభై ఏళ్ల క్రితం పరిపాలనను ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లడానికి మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు. 2019లో పరిపాలనను గ్రామస్థాయికి చేర్చాలన్న సదుద్దేశంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. జిల్లాలోని సచివాలయాల్లో పాలన గాడి తప్పుతోంది. ఉద్యోగులు ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించింది. సచివాలయ వ్యవస్థ పర్యవేక్షణకు ప్రభుత్వం మండల స్థాయిలో ప్రత్యేకంగా పదుల సంఖ్యలో డిప్యూటీ ఎంపీడీవోలను నియమించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయ ఉద్యోగుల సర్దుబాటు కోసం సచివాలయాలను ఏ, బీ, సీలుగా వర్గీకరించింది. అయినా కొన్ని చోట్ల తీరు మారలేదు.సచివాలయ ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సమయ పాలన లేకుండా విధులకు హాజరు అవుతున్నారు. ఉదయం 10 గంటలకు రావాల్సిన సచివాలయ ఉద్యోగులు ఉదయం 11.30 గంటలకు విధులకు వస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లిన ప్రజలు కుల, ఆదాయ, జనన మరణ సర్టిఫికెట్ల కోసం పడిగాపులు కాస్తున్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు వారు పనిచేస్తున్న సచివాలయం పరిధిలోనే నివాసం ఉండాలి, మరియు వారు తమ పని ప్రదేశానికి సమీపంలో ఉండటం తప్పనిసరి. ప్రభుత్వం ఈ నిబంధనను ప్రజలకు ప్రభుత్వ సేవలను మెరుగ్గా అందించేందుకు ఉద్దేశించింది. గ్రామ సచివాలయ ఉద్యోగులు వారు పనిచేస్తున్న సచివాలయం పరిధిలోనే నివాసం ఉండాలి.కారణం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వంద శాతం అందేలా చూడటం మరియు సేవా ప్రమాణాలను మెరుగుపరచడం దీని వెనుక ఉన్న ముఖ్య కారణం. ఈ నిబంధనతో గ్రామ సచివాలయాల్లో పనిచేస్తూ నగరాల్లో నివసించే ఉద్యోగులపై స్థానిక ప్రజా ప్రతినిధులు వారి స్వరాగాల కోసం, వారిని బెదిరించుకుంటూ, సొంత పనులు చేయించుకుంటున్నా రన్న వాస్తవం. మరొక అడుగు ముందుకేసి వారి స్వలాభం కోసం అధికారులతో కుమ్మక్కయి ప్రభుత్వం కేటాయించిన పంచాయతీ భారీగా దుర్వినియోగం అవుతున్నట్టు అనేక ఆరోపణలు ఉన్నాయి.అధికారులు ఈ నిబంధనలు అమలు అవుతున్నాయో లేదో తెలుసుకునేందుకు అధికారుల నివాస ప్రాంతాలను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ పర్యవేక్షణ అధికారుల అవినీతిలో భాగంగా ఈ నిబంధనలు కనుమరుగైపోయాయి. దీని పర్యవసానం గ్రామాలలోని ప్రభుత్వ భూములు, ప్రియా ప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాలు, గుడి బడి భూములు, స్మశాన వాటికలు అన్యక్రాంతం కావడానికి ఇదే కారణం.జిల్లా ఉన్నతాధికారులు సచివాలయాల్లో తనిఖీలు చేయకపోవడంతో ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజా సంఘాలు, బలైపోయిన బాధ్యత ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రతి గ్రామంలో సచివాలయాలు ఏర్పాటు అయ్యాక ప్రతి గ్రామంలో ఓకార్యాలయం, 10శాఖలకు సంబంధించిన ఉద్యోగులు, ప్రజల గడప వద్దకు సేవలు అన్నది నాడు నేడు ఆనాడు అది ఓరంగుల కలగా మిగిలిపోయింది. గత ప్రభుత్వంలోనే సచివాలయాల వ్యవస్థ పురుడు పోసుకుంది. ప్రస్తుత కాలానికి గాడి తప్పింది. పింఛన్ల మంజూరు, సచివాలయంలో చేయాల్సిన పనుల కోసం ఛీ......రుద్యోగు ప్రజల వద్ద పైసలు వసూల్ చేస్తున్నారనే బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా పంపిణీలో భాగంగా రైస్ దుకాణాలు సైతం నిరక్షరాశులను గ్రామీణ లను ఆసరాగా చేసుకొని సక్రమంగా ఇవ్వాల్సిన రైసు ఇవ్వకుండా వారి దగ్గర ఫింగర్ పెట్టించుకుని అనేక కారణాలు తెలుపుతూ మీరు సంబంధిత అధికారులను కలవండి అనే ఉచిత సలహాలు ఇచ్చి వారికి రావలసిన బియ్యాన్ని నొక్కి రైస్ మిల్లులకు తరలిస్తున్నట్టు లక్షల్లో ఆరోపణలు ఉన్నాయి.నాటి నుంచి నేటి వరకు గ్రామ, వార్డు సచివాలయాలను తనిఖీలు చేసే అధికారులు లేకపోవడంతో ప్రతి సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎసకు

వచ్చే అర్జీల సం ఖ్య ప్రతి వారం పెరుగుతోంది. ఈ ప్రక్రియ అతిపెద్ద సాక్ష్యం.సమావేశాలు ఉన్నాయని చెబుతూ జిల్లాలో పనిచేసే అనేకమంది వీఆర్వోలు మండల కార్యాల యాలకి పరిమితమయ్యారు. ఉదయం 11:30గంటలకు వీఆర్వోలు విధులకు హాజరవుతున్నారు. ప్రతి సచివాలయ ానికి ఉదయం 10గంటలకు హాజరు కావాల్సిన వీఆర్వోలు, డైరెక్టుగా మండల కార్యాలయానికి వెళ్తున్నారు. ప్రజలు ఫోన్ చేస్తే తహసీల్దార్, డీటీ, ఆర్ఐతో సమావేశాలున్నాయని వీఆర్వోలు చెప్పడం గమనార్హం. ప్రజా అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రతి పనికి వసూలు చేసి మేము పై అధికారులకు ఇచ్చుకోవాలి ఇవ్వకుంటే పనులు జరగవు అని వీరి నిజాయితీని ప్రజల దగ్గర వేడుకుంటున్నట్టు కొన్ని కథనాల ద్వారా తెలుస్తుంది.ప్రజలకు సేవ చేయాల్సిన ఉద్యోగులు పనివేళలు తప్పించుకుని తిరగడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో వాటా ఉండటంతో వాటి సేవలను పరిష్కరించి, సచివాలయ దరఖాస్తులను తిరస్కరణ కు గురిచేయడంతో వీఆర్వోలు తమ పనిలో సఫలీకృతమయ్యారు. కనీసం ఉదయం 10గంటల నుంచి 1గంటల వరకు అయినా సచివాలయంలో వీఆర్వోలు అందుబాటులో ఉంటే అన్ని సమస్యలకు పరిష్కారం అవుతాయని గ్రామ, వార్డు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

**ఎక్కడి నుంచైనా బయో మెట్రిక్..**

గత ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక సర్వేయర్‌ను నియమించింది. ఆతర్వాత అగ్రికల్చర్ రీసర్వే మొదలు కావడంతో సర్వేయర్లను రంగంలోకి దింపింది. వారు ఎక్కడి నుంచైనా బయోమెట్రిక్ హాజరు నమోదుచేసే అవకాశం కల్పించడంతో వారు సచివాలయాలకు వీడ్కోలు చెప్పారు.

ఇక గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ఎనర్జీ అసిస్టెంట్ ఉండేవారు. సచివాలయ సిబ్బంది జీత భత్యాలు, పంచాయతీ కార్యదర్శుల చేతిలో ఉండేవి. ఎనర్జీ అసిస్టెంట్ జీతం మాత్రం వారి మాతృ శాఖ ఇచ్చేది. దీంతో వారు సచివాలయానికి శుభం కార్డు వేశారు. మరొక అడుగు ముందుకేసి వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి, అవినీతి మరియు కబ్జాదారులు ఇచ్చే పైసలు పుచ్చుకొని అనేక గ్రామాలలో ప్రజా ప్రయోజనాలైనా నీటి కుంటలకు, చెరువలకు,దేవుని మాన్యం భూములకు, ప్రభుత్వ భూములకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసి, అక్రమార్కుల దగ్గర శభాష్ అనిపించుకున్నారు విద్యుత్ సరఫరా అధికారులు.

**మహిళా పోలీసు కొలువు..** సచివాలయం ఏర్పాటైన నాటినుంచి సరైన జాబ్‌చార్ట్ లేక, విధులు కేటాయించక విలువైన మానవ వనరులు వృథా అయిన కొలువు మహిళా పోలీసు. అనంతరం ఈకొలువు పేరును గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శిగా మార్చినప్పటికీ వీరి విషయంలో ఏమీ చేయాలో ఎవరి వద్ద స్పష్టమైన సమాధానం లేదు. పోలీసు ఉద్యోగానికి కావాల్సిన శారీరక దారుఢ్య అర్హతలు వీరికి లేవు. వీరిని ఏశాఖకు కేటాయించాలన్న సందిగ్ధత ఇప్పటికీ నెలకొని ఉంది. ఇది విధి నిర్వహణ లేని కొలువుగా మిగిలిపోయింది.

**బీఎల్వోలుగా నియామకం..** సచివాలయ ఉద్యోగులు వచ్చాక ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం చేస్తూ వారిలో మెజార్టీ సిబ్బందిని బూత్ లెవెల్ అధికారులుగా (బీఎల్వో) నియమించారు. తమకు బీఎల్వో డ్యూటీ ఉందని సిబ్బంది సచివాలయానికి హాజరు కావడం తగ్గించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా ట్యాంకులను పరిశుభ్ర పరచడం, మురికి కాలువల నిర్వహణ బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ది. వారు ఈ పనులు పంచాయతీ కార్యదర్శులకు సంబంధించినవి అంటూ తప్పించుకుంటున్నారు.

**డిప్యుటేషన్‌లో ఉద్యోగులు** ..డివిజనల్ స్థాయిలో డివిజన్ అభివృద్ధి అధికారులను గత ప్రభుత్వం నియమించింది. ఈ కార్యాలయానికి సిబ్బందిని కే టాయించక ఇబ్బందిని మిగిల్చిఒంది. ఆయా అధికారులు 10 మందికి పైగా సచివాలయ సిబ్బందిని డిప్యుటేషన్‌పై తీసుకున్నారు. దీంతో సచివా లయాల్లో సేవలు అందించే వారు లేక అవి వెలవెలబోయాం ఐ. జిల్లా పంచాయతీ, రెవెన్యూ డివిజనల్ కార్యాల యాలు కూడా సచివాలయ సిబ్బందిని తీసుకున్నాయి. సచివా లయ సేవలు లభించక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**డిప్యూటీ ఎంపీడీవోల నియామకం** ...సచివాలయ వ్యవస్థను పర్యవేక్షించేందుకు ప్రభుత్వం మండల స్థాయిలో ప్రత్యేకంగా పదుల సంఖ్యలో డిప్యూటీ ఎంపీడీవోలను నియమించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయ ఉద్యోగుల సర్దుబాటు కోసం సచివాలయాలను ఏ, బీ, సీలుగా వర్గీకరించింది. అయినప్పటికీ కొన్నిచోట్ల తీరు మారలేదు. నగరాల్లో నోడల్ అధికారులను నియమించింది. వీరు సచివాలయ ఉద్యోగులపై పర్యవేక్షించింది లేదు. వీరి ఆగమనంతోనైనా సచివాలయ ఉద్యోగుల మెడలో గంట కడతారేమోననే ఓఆశ జనాల్లో నెలకొంది.

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తక్షణ చర్యలు తీసుకోవాలి** ..ప్రభుత్వ నిబంధనలు సచివాలయ ఉద్యోగులు పాటించాలి. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలి. స్థానికంగా నివాసం ఉండాలి అలా లేని ఉద్యోగలకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు నిలిపివేయాలి.వారు ప్రజలకు అందుబాటులో ఉండాలి. గ్రామ, వార్డు సచివాలయ పర్యవేక్షణ అధికారులు తనిఖీలు చేయాలని స్థానిక మీడియా ద్వారా జెరిపిటి వీరాంజనేయులు, ప్రజా సంకల్ప వేదిక, రాష్ట్ర మీడియా అండ్ జర్నలిజం వైస్ ప్రెసిడెంట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అపర చాణక్యుడు కొనిజేటి రోశయ్య గారు



**కర్నూలు ప్రతినిధి డిసెంబరు 04 ( ప్రజా జ్యోతి న్యూస్ ) :** అపర చాణక్యుడు కొనిజేటి రోశయ్య గారని సిటి కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష గారు అభిప్రాయప డ్డారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు, మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య గారి నాలుగవ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిలానీ భాష మాట్లాడుతూ రోశయ్య గారు 1933 జూలై 4న జన్మించారని అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా, రాష్ట్ర మంత్రిగా, కాంగ్రెస్ ప్రభుత్వాలలో కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా 15 సార్లు బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సునాయాసంగా గట్టెక్కించిన మేధావి రోశయ్య గారని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ మెంబర్ ఎం సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు రోశయ్య గారు చమత్కారంతో సమాధానాలు చెప్పే వారని, 2009లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రమాదంలో మరణించినప్పుడు ఆపధర్మ ముఖ్యమంత్రిగా పని చేశారని, 2019 సంవత్సరం తమిళనాడు గవర్నర్ గా పనిచేశారని అనంతరం 2021 డిసెంబర్ 4న రోశయ్య గారు మరణించారని ఆయన సేవలను కొనియాడారు. ముందుగా పార్టీ కార్యాలయంలో రోశయ్య గారి చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మైనార్టీ సెల్ సెక్రెటరీ వసిభాష, కాంగ్రెస్ నాయకులు, బి సుబ్రహ్మణ్యం, డబ్ల్యు సత్యరాజు, మాలిక్ భాష, కేశవ రెడ్డి, అతిఫ్ ఆలీఖాన్, సలీం మొదలగు వారు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న స్మార్ట్ కిచెన్ పనులను పరిశీలించిన ఆర్డీవో చంద్రమోహన్



**బద్వేల్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ నియోజకవర్గంలోని బి.కోడూరు, పోరుమామిళ్ల, కలసపాడు, కాశీనాయన మండలాల్లో నిర్మాణంలో ఉన్న స్మార్ట్ కిచెన్ పనులను గురువారం నాడు ఆర్డీవో చంద్రమోహన్ పరిశీలించారు. అనంతరం వాటి నిర్మాణ బాధ్యతలు నిర్వహిస్తున్న ఏజెన్సీ వారికి తగు సూచనలు చేసి త్వరగా అన్ని స్మార్ట్ కిచెన్లు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 4 మండలాల తాసిల్దారులు, పంచాయతీరాజ్ ఏఈలు, ఎంఈఓలు, ఎంపీడీవోలు, వారి సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చిప్పగిరి పోలీసు స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన.కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.

**కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 04 ( ప్రజా జ్యోతి న్యూస్ ) :** చిప్పగిరి పోలీసు స్టేషన్ ను



కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు గురువారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు,వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు.రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు.డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు.కేసులు నమోదుచేసి శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు.ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు.బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాలపై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య , ఆలూరు సిఐ రవి శంకర్ రెడ్డి, డి సి ఆర్ బి సి ఐ గుణశేఖర్ బాబు, చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ యాదవ్

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com